



# విజయభాను

విశాఖపట్నం, శనివారం 13-05-2023 | VIJAYABHANU DAILY ✱ VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 202 పేజీలు : 08 వెల : 1 రూపాయి



## చుక్కల భూముల చిక్కులకు

# శాశ్వత పరిష్కారం



- రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో చుక్కల భూముల్ని నిషేధిత
- చుక్కల భూముల హక్కులతో బ్యాంకు రుణాలు కూడా తీసుకోవచ్చు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



నెల్లూరు, విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో చుక్కల భూములపై నిషేధం ఎత్తివేస్తూ రైతులకు హక్కు పత్రాలను సిఎం జగన్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించినట్టుగా ఏపీ సీఎం జగన్ చెప్పారు. వేలమంది రైతులకు విముక్తి కల్పించామన్నారు. తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో 2,06,171 ఎకరాల్లోని చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం దక్కిందన్నారు. గతంలో అధికారంలో ఉన్న టిడిపి ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చి రైతులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. చంద్రబాబు రైతులను కోలుకోలేని దెబ్బకొట్టారని.. తమ ప్రభుత్వం రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో చుక్కల భూముల్ని నిషేధిత జాబితా నుండి తొలగించినట్టు చెప్పారు. చుక్కల భూములపై ఇక నుండి రైతులకు అన్ని హక్కులు దక్కుతాయన్నారు. చుక్కల భూముల హక్కులతో బ్యాంకు రుణాలు కూడా తీసుకోవచ్చన్నారు. వారసత్వపు ఆస్తిగా అందించడానికి వెసులుబాటు కూడా దక్కుతుందని సీఎం తెలిపారు. చంద్రబాబు స్క్రిప్ట్ ప్రకారం పొలిటికల్ యాక్షన్ చేస్తున్నారని జగన్ విమర్శించారు. ఎవరి డ్రామా వాళ్లు ఆడుతున్నారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు పర్యటిస్తున్నారనే రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ప్రచారం చేస్తున్నారని సిఎం మండిపడ్డారు. వీళ్లు వచ్చినా, రాకున్నా ఈ

తరువాయి 2లో..

## జీవో నంబర్ 1 కొట్టేసిన హైకోర్టు



అమరావతి, **(విజయభాను న్యూస్)** : ఏపీ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రోడ్డుషోలు, బహిరంగ సభలను కట్టడి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 1ను హైకోర్టు కొట్టేసింది. ఈ జీవో ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా ఉందని ఉన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ ఏడాది జనవరి 2న రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 1ను తీసుకొచ్చింది. దాన్ని సవాల్ చేస్తూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హైకోర్టులో పిల్ వేశారు. ఇదే జీవోను సవాలు చేస్తూ మాజీ మంత్రి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు వీర వెంకట రుద్రరాజు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, ఐఏవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రబాబు హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేశారు. ప్రతిపక్షాలు రోడ్డుపై నిర్వహించే కార్యక్రమాలను జీవో నంబర్ 1 పేరుతో అడ్డుకునే ప్రమాదం ఉందని.. అందువల్ల దాన్ని రద్దు చేయాలని కోరారు. ఆ వ్యాజ్యాలపై జనవరి 24న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర, జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులుతో కూడిన ధర్మాసనం లోతైన విచారణ జరిపి తీర్పును రిజర్వు చేసింది. తాజాగా ఆ జీవోను కొట్టేస్తూ తీర్పు వెలువరించింది.

## వేసవి రద్దీ.. భక్తులు తితిదేకు సహకరించాలి

### : ఈవో ధర్మారెడ్డి



తిరుమల: తిరుమలలో మే 14 నుంచి 18 వరకు ఐదురోజుల పాటు హనుమత్ జయంత్యుత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తితిదే ఈవో ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో భక్తులతో ఆయన మాట్లాడుతూ.. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈవో మాట్లాడారు. తిరుమలలో శనివారం ఉదయం రెండు ఘాట్ రోడ్లు, నడక మార్గాల్లో శ్రమదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో

తరువాయి 2లో..

## సీబీఎస్ 10, 12 తరగతి ఫలితాల




దిల్లీ: దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (CBSE) 10, 12వ తరగతి ఫలితాలు వచ్చేశాయి. తొలుత ఉదయం 12వ తరగతి ఫలితాలు విడుదల చేసిన అధికారులు.. కొద్ది గంటల్లోనే 10వ తరగతి రిజల్ట్స్ ఇచ్చారు. విద్యార్థులు తాము సాధించిన స్కోరును cbse.gov.in, https://cbseresults.nic.in/ వెబ్‌సైట్‌ల ద్వారా తెలుసుకోవచ్చు. రోల్ నంబర్, పుట్టిన తేదీ, స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డు నంబర్‌లను ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. అలాగే, డిజీలాకర్,

## పెను తుఫానుగా

# 'మోచా'..

### 160 కి.మీ. వేగంతో గాలులు..

- బంగాళాఖాతంలో తుఫానుగా మారిన అల్పపీడనం
- బంగ్లాదేశ్-మయన్మార్ వద్ద తీరం దాటే అవకాశం
- ఈశాన్య రాష్ట్రాల్లో పలుచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు



అమరావతి, (విజయభాను న్యూస్) : ఆగ్నేయ, మధ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన మోచా తుఫాను పెను తుఫానుగా మారినట్టు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ఉత్తర-ఈశాన్య దిశగా

తరువాయి 2లో..

## చంద్రబాబు 'రైతుపోరుబాట' పాదయాత్ర



తణుకు : ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలంటూ తెదేపా అధినేత చంద్రబాబు 'రైతు పోరుబాట' పేరుతో పాదయాత్ర ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ఇరగవరం నుంచి తణుకు వైజంక్షన్ వరకు ఈ పాదయాత్ర కొనసాగనుంది. సుమారు 12 కిలోమీటర్లు చంద్రబాబు నడవనున్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులతో మార్గంమధ్యలో మాట్లాడుతూ ఆయన ముందుకు సాగుతున్నారు. పాదయాత్ర సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రైతులను రాష్ట్ర ప్రభుత్వం సర్వనాశనం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం వైఫల్యంతోనే రైతులు రోడ్డెక్కారని.. తిరుగుబాటు చేస్తూ పోరాటానికి ముందుకొచ్చారన్నారు. కల్లాల్లోని ధాన్యం కొనే వరకు రైతుల తరఫున పోరాడుతానని.. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతానని చెప్పారు. రైతులంతా చైతన్యవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

రైతుపోరుబాట పాదయాత్ర.. వైకాపా ప్రభుత్వానికి అంతిమయాత్ర అవుతుందని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. పాదయాత్రలో పెద్ద సంఖ్యలో రైతులు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబరులో ఎన్నికలు రావొచ్చు..

- సీఎం.. సీఎం అనే కేకలు వేస్తే ముఖ్యమంత్రి కాలేను
- జులై నుంచి ఇక్కడే ఉంటా : జనసేన అధినేత పవన్ కల్యాణ్



మంగళగిరి, (విజయభాను న్యూస్) : డిసెంబరులో ఎన్నికలు పెట్టే అవకాశ ముందని, జులై నుంచి ఇక్కడే ఉంటానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన జనసేన మండల, డివిజన్ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "సీఎం.. సీఎం అనే కేకలు వేస్తే ముఖ్యమంత్రి కాలేను. క్రేన్లతో గజమాలలు వేసే కన్నా.. ఓట్లు వేయాలి. ఓట్లు వేస్తేనే సీఎం అవుతామని గుర్తించాలి. ప్రజాశక్తిని ఓట్ల కింద మార్చు కోవాలంటే నా అంత బలంగా తిరగాలి. ఒక్కొక్కరు వంద ఓట్లు వేయించగలిగే సత్తా ఉండాలి. ఏం చేసినా నిర్మాణాత్మకంగా చేయాలి. సీఎం అనే

తరువాయి 2లో..

## అధికారుల బదిలీలపై సుప్రీంను ఆశ్రయించిన కేజ్రీవాల్ ప్రభుత్వం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరోసారి కేజ్రీవాల్ ప్రభుత్వం శుక్రవారం సుప్రీంని ఆశ్రయించింది. ఢిల్లీ ప్రభుత్వానికి, లెఫ్టినెంట్ గవర్నర్‌కు మధ్య పాలనా వ్యవహారాల్లో తరచూ వివాదాలు జరుగుతున్న నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆప్ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునిచ్చింది. సుప్రీం తీర్పు వెలువడిన మరుసటి రోజే ఆప్ ప్రభుత్వం మరోసారి కేంద్రానికి వ్యతిరేకంగా సుప్రీంను ఆశ్రయించింది. తమ సర్వీస్ సెక్రటరీల బదిలీలను కేంద్రం అమలు చేయడం లేదని ఆరోపిస్తూ ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం సుప్రీంని ఆశ్రయించింది. దీనిపై వచ్చేవారం విచారణకు బెంచ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సుప్రీం ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ తెలిపారు. అయితే ఢిల్లీ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది ఏఎం సింఘ్వీ నిన్న (గురువారం)నే సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 141 ప్రకారం కోర్టు ఆదేశాలను ధిక్కరించే అవకాశముందని, అత్యవసరంగా దీనిపై విచారించేందుకు బెంచ్‌ని ఏర్పాటు చేయాలని న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహాలతో కూడిన ధర్మాసనాన్ని ఆయన కోరారు.

'మేము ఎవరినీ బదిలి చేయబోమని వారు చెబుతున్నారు. నిన్న కోర్టు ఇచ్చిన

తరువాయి 2లో..




# ప్రపంచ రైతుల రోజును జయప్రదం చేయండి

## – ప్రకృతి ఆధారంగా పంటలు పండించండి. – దేశీయ విత్తన సంపత్తిని కాపాడండి.

## – జె.వి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం.




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ప్రపంచ రైతుల రోజును జయప్రదం చేయండి అని గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఉదయం ఉమెన్స్ కాలేజీలోని ఉద్యానవనాల శాఖ ఇంటర్న్ షిప్ విద్యార్థులతో గ్రీన్ క్లైమేట్ టీం ప్రపంచ రైతుల రోజును నిర్వహించింది. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వాస్తవానికి ఈ నెల 14వ తేదీన ప్రపంచ రైతుల రోజు సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని ఆయన వివరించారు. ప్రపంచానికి ఆహారం పెట్టే రైతును ఆదుకోవాలని ఆయన కోరారు. రసాయన ఎరువులు, రసాయన కలుపుతీత మందులు, రసాయన పురుగుల మందులు ఇవన్నీ చేస్తున్నాయని, మానవాళికి, సమస్త జీవరాశికి నష్టం కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాక జలవనరులన్నీ విషతుల్యమవుతున్నాయని, కాలుష్యం వల్ల సముద్రాలలో నిర్జీవ ప్రాంతాలు ఏర్పడుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పుష్పలత మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పంటలు పండించుకుందాం, ఆరోగ్యవంతంగా జీవిద్దాం అని పిలుపునిచ్చారు. మనమంతా రైతులకు చేయూత ఇవ్వాలని, అలాగే రైతులకు అవగాహన కలిగించి ప్రకృతి ఆధారంగా పంటలు పండించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రకృతి ఆధారంగా పంటలు పండిస్తే భూమికి, మనుషులకు, సమస్త జీవరాశికి ఎంతో మేలు చేసిన వాళ్ళం అవుతాము అన్నారు. అంతేకాక మత్స్య సంపద కు హాని కలగదు అన్నారు. రసాయనాల వినియోగం వల్ల కప్పలు చేపలు, పీతలు ఇలా ఎన్నోజీవులు అంతరించిపోతున్నాయని విచారం వ్యక్తం చేస్తారు. భూగోళం నిర్జీవం కాకముందే ప్రతి ఒక్కరు కాలుష్యకారకాలను పక్కనపెట్టి ఆరోగ్యవంతంగా జీవించడానికి సేంద్రియ ఎరువులతో ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉమెన్స్ కాలేజీలోని ఉద్యానవనాల శాఖ ఇంటర్న్ షిప్ విద్యార్థులు మాట్లాడారు.

# సీఎం జగన్ ను కలిసిన మహిళా నేతలు





మధురవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం విశాఖ లో సుడిగాలి పర్యటన చేశారు. మధ్యాహ్నం సుమారు మూడు గంటల ప్రాంతంలో నగరానికి చేరుకున్న సీఎం జగన్ పిఎం పాలెం క్రికెట్ స్టేడియం వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నగరంలో పలు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. అనంతరం సీఎం జగన్ ను మర్యాదపూర్వకంగా రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్పర్సన్ పిళ్ళా సుజాత సత్యనారాయణ, నగరాలు కార్పొరేషన్ డైరెక్టర్ వాండ్రాసి శ్యామల ఈ సందర్భంగా కలిశారు.

# నాడు నేడు పనులను జూన్ 12కి పూర్తిచేయాలి

## కాకినాడ జిల్లా కలెక్టర్ శుక్లా



కాకినాడ : కాకినాడ జిల్లాలో మన బడి– నాడు నేడు కింద చేపట్టిన రెండో దశ పనులను జూన్ 12 నాటికి పూర్తిచేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ కృతికా శుక్లా పాఠశాల విద్య, ఐసీడీఎస్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో కలిసి మండల విద్య, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి సెలవులతో పాటు నిర్మాణాలకు అనువైన వాతావరణం ఉన్నందున నాడు–నేడు పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. మరుగుదొడ్లు, విద్యుదీకరణ, తాగునీరు తదితర పది రకాల పనులను పూర్తిచేయాలని ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో నాడు నేడు రెండో దశ కింద సుమారు 882 అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. పనుల పురోగతిపై మండల స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఎంపీడీవోలు, ఎంఈవోలు ప్రాధాన్య పనులపై దృష్టిసారించాలని స్పష్టం చేశారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పనులను శతశాతం పూర్తిచేయాలని ఆదేశించారు. జగనన్న విద్యా కానుక (జేవీకే) కిట్లను ప్రణాళికాయుతంగా పంపిణీకి సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో అయిదేళ్లలోపు చిన్నారులకు ఆధార్ సీడింగ్, ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్), ఇంటర్ విద్యార్థులకు రెమెడియల్ తరగతులు తదితర అంశాలపైనా కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి కేఎన్వీఎస్ అన్నపూర్ణ, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ కె ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వాటర్ ప్లాంట్ లను సీజ్ చేయండి

## అధికారికి నేతల విన్నపం

విజయనగరం : విజయనగరం ఒకటవ డివిజన్ పరిధిలో ఉన్న అయ్యప్పనగర్ స్వామీ లే అవుట్ లో ఉన్న అక్రమ వాటర్ ప్లాంట్ లను వెంటనే సీజ్ చేయాలని విజయనగరం భూ గర్భ జల వనరులు శాఖా అధికారి దుర్గా ప్రసాద్ని శుక్రవారం కలిసి వినతిపత్రం పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు సమర్పించారు. ఈ సందర్భంగా... విజయనగరం అపార్ట్మెంట్లు కాలనీస్ అసోసియేషన్ నాయకులు, యుఎస్.రవి కుమార్, విజయనగరం పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యాదర్శి రెడ్డి శంకరరావు లు మాట్లాడుతూ ... జనావాసాల మధ్య వాటర్ప్లాంట్ ఏర్పాటు చేయకూడదు అన్నది ప్రభుత్వ విధానమన్నారు. ఒక వేళ ఎవ్వరైనా అధికారులని మభ్య పెట్టి, లేదా రాజకీయ పలుకబడితో నో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన అది అక్రమమే అవుతుందని... ఎందుకంటే వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన వారు 5 హెచ్ పీ లేదా ఆ పైన మోటారు వాడతారని అన్నారు. 500 అడుగులు ఆపైన లోతులో బోరు తవ్వి నీరును అమ్ముకుంటారని... అంటే 500 అడుగుల లోపు ఉన్న మోటార్లన్ని వేసవిలో ఎండిపోయాయని అన్నారు.

## డీఎంకే లీడర్ పోశయ్యను పరామర్శించిన బీసీ సేన ప్రధానలి కార్యదర్శి మల్లాడిసత్తిబాబు



యానం : కేంద్రపాలిత ప్రాంతం యానం నియోజవర్గంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకున్న ఘర్షణలు నేపథ్యంలో గాయపడిన యానం డిఎంకె లీడర్ అరదాడి పోసయ్యను యానం ,ఏపీ, బీసీ సేన ప్రధాన కార్యదర్శి పరామర్శించారు. అనంతరం ఘర్షణ కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో యానం బిజెపి బీసీ సెల్ నాయకులు గోపి సురేష్, వేరయ్య, మత్స్యకారు నాయకులు, రక్ష శ్రీనివాస్, సంగాడి వీరబాబు, పాలిపు భగవాన్, సూరిబాబు, గోవిందరాజు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# బిజినెస్ అనలిటిక్స్ పై గీతం ఎఫ్డిపి



సాగర్నగర్ **(విజయభాను న్యూస్) :** కార్పోరేట్ రంగంలో ప్రాధాన్యత సంతరించుకుంటున్న బిజినెస్ అనలిటిక్స్ పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్డిపి) ను శుక్రవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (బెంగళూరు)కు అనుబంధంగా గల డేటా సెంటర్ మరియు అనలిటిక్స్ ల్యాబ్ నిపుణుడు ప్రొఫెసర్ యు.దినేష్కుమార్, శారదా శృంగేశ్వర హజరై అనలిటిక్స్ మరియు మిషన్ లెర్నింగ్ అంశాలపై అధ్యాపకులకు అవగాహన కలిగించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ అనలిటిక్స్ మరియు ఫిన్టెక్ విభాగం అధిపతి డాక్టర్ డి.విజయ గీత మాట్లాడుతూ అనలిటిక్స్ లో నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగఅవకాశాలు పెరుగుతున్న నేపద్యంలో వాణిజ్య విద్యను బోధించే అధ్యాపకులకు ప్రత్యేక అవగాహన తరగతులను నిర్వహిస్తున్నామని తద్వారా విద్యార్ధులకు ప్రయోజనం కలిగించాలనేది తమ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో గీతం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అమిత్భద్ర పాల్గొని దిశానిర్ధేశం చేశారు.

మొదటి పేజీ తరువాయి

# వేసవి రద్దీ.. భక్తులు తితిదేకు సహకరించాలి

సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పాల్గొంటారని ధర్మారెడ్డి చెప్పారు.

హనుమత్ జయంతి ఉత్సవాలలో భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా తిరుమలలోని అంజనాద్రి, ఆకాశగంగ, నాదనీరాజనం వేదికలపై అన్నమాచార్య, దాససాహిత్య, హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులతో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో మే 14న తుని తపోవనం సచ్చిదానంద స్వామి, మే 15న కుర్తాలం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతిస్వామి, మే 16న కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి స్వామి, మే 17న అహోబిల మఠాధిపతి శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి, మే 18న పుష్పగిరి మఠం పీఠాధిపతి విద్యాశంకర భారతీ తీర్థ స్వామీజీలు అనుగ్రహ భాషణం చేస్తారని వివరించారు. తిరుమల వేదవిజ్ఞాన పీఠంలో ఉదయం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు దాదాపు 18 గంటల పాటు 67 మంది ప్రముఖ పండితులతో అఖండ పారాయణ యజ్ఞాన్ని నిర్వహిస్తామన్నారు.

# సీబీఎస్ 10, 12 తరగతి ఫలితాల

ఉమాంగ్ మొబైల్ యాప్ల ద్వారా కూడా రిజల్ట్స్ పొందొచ్చు. (CBSE 10, 12 Results Announced) సీబీఎస్ఈ 10వ తరగతి (CBSE Class 10) పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 21వ తేదీ వరకు జరిగాయి. ఈ పరీక్షలకు 21లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 93.12 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది (94.40శాతం)తో పోలిస్తే ఈ ఏడాది ఉత్తీర్ణత 1.28శాతం తగ్గింది. అత్యధికంగా తిరువనంతపురంలో 99.91శాతం, బెంగళూరులో 99.18శాతం, చెన్నైలో 99.14శాతం ఉత్తీర్ణత నమోదైంది. 1,95,799 మంది విద్యార్థులకు 90శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చాయి. ఇందులో 44,297 మంది 95శాతం కంటే ఎక్కువ స్కోరు సాధించినట్లు బోర్డు తెలిపింది. విద్యార్థుల మధ్య అనారోగ్యకరమైన పోటీని నివారించేందుకు 12వ తరగతి మాదిరిగానే 10వ తరగతి విద్యార్థులకూ మెరిట్ లిస్టను ప్రకటించట్లేదని సీబీఎస్ఈ వెల్లడించింది. మే 16వ తేదీ నుంచి రీ ఎవాల్యుయేషన్, రీ వెరిఫికేషన్కు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. ఇక, ఈ ఉదయం విడుదలైన సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లో 87.33శాతం మంది ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే.

## అధికారుల బదిలీలపై సుప్రీంను ఆశ్రయించిన కేజ్రీవాల్ ప్రభుత్వం

తీర్పును దృష్టిలో ఉంచుకుని నేను ధిక్కారణను దాఖలు చేయగలను. అయితే దానికి సమయం పడుతుంది. కాబట్టి దయచేసి ఈ విషయాన్ని జాబితా చేయండి' అని పిఎస్ నరసింహాలతో కూడిన ధర్మాసనాన్ని సింఘ్వీ కోరారు. ఇదిలా ఉండగా.. ఢిల్లీ నగరంలో అధికారుల బదిలీలు, పోస్టింగ్లపై ఆప్ ప్రభుత్వానికి అనుకూలంగా గురువారం సుప్రీం తీర్పునిచ్చిన కొన్ని గంటల తర్వాత.. ఢిల్లీ ప్రభుత్వ సేవల విభాగం కార్యదర్శి ఆశిష్ మోరేని కేంద్రం తన పదవి నుంచి తొలగించింది. అయితే 1995 – బ్యాచ్ (ఎజిఎంయుటి క్యాడర్కి చెందిన ఐఏఎస్ అధికారి అయిన ఏకె సింగ్ మోరే స్థానంలోకి రానున్నారు.

## చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం

నాలుగేళ్లు ఎవరు కొన్నారని సిఎం ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్లు రైతు బాంధవుల వేషాలు వేసుకున్నారన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు ఆగినట్టేనని సిఎం జగన్ చెప్పారు. బాబు సర్కార్ వస్తే ప్రస్తుతం రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు నిలిచిపోతాయన్నారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే ప్రభుత్వం తమదన్నారు. అందుకే చుక్కల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించినట్టుగా జగన్ వివరించారు. గతంలో అవనిగడ్డ నియోజకవర్గంలో రైతుల సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో భూసర్వే వేగంగా జరుగుతోదన్నారు. ఇప్పటికే 2వేల గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని.. భూ హక్కు పత్రాలు కూడా వేగంగా ఇస్తున్నామన్నారు. ఈ నెల 20న 2వేల గ్రామాల్లో భూహక్కు పత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఆర్బీకేల ద్వారా రైతులకు ఎన్నో సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా చేసి రైతులకు మేలు చేశామని తెలిపారు.

# పెను తుఫానుగా 'మోచా'..

ప్రయాణించి.. ఆదివారం నాటికి తుఫానుగా బలహీనపడి తీరం దాటుతుందని తెలిపింది. ఆగ్నేయ బంగ్లాదేశ్– ఉత్తర మయన్మార్ సరిహద్దుల సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. బంగ్లాదేశ్లోని కాక్స్ బజార్, మయన్మార్లోని క్యుక్ప్యు మధ్య మే 14 మధ్యాహ్న సమయంలో సిట్వేకి సమీపంలో తీరాన్ని తాకనుందని తెలిపింది. తీరం వెంబడి గంటకు 150–160 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. తీరంలో అలలు ఒకటిన్నర నుంచి రెండు మీటర్ల ఎత్తున ఎగిసిపడతాయని హెచ్చరికలు చేసింది. మత్స్యకారులు ఆదివారం వరకు మధ్య, ఈశాన్య బంగాళాఖాతం, ఉత్తర అండమాన్ సముద్రంలోకి వెళ్లొద్దని సూచించింది. ప్రకృతి వైపరీత్యాలను నిర్వహించడానికి అత్యవసర ఆపరేషన్ కేంద్రాలు 24 గంటలు పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు. తుఫాను ప్రభావంతో కొన్ని ఈశాన్య రాష్ట్రాలు, అండమాన్ నికోబార్ దీవులలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. త్రిపుర, మిజోరాం శనివారం నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, మణిపూర్, దక్షిణ అసోంలోని పలుచోట్ల ఆదివారం మోస్తరు వర్షాలు పడతాయని పేర్కొంది.

మోచా తుఫాను దృష్ట్యా పశ్చిమ్ బెంగాల్లో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్)కు చెందిన ఎనిమిది బృందాలను మోహరించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కోస్ట్గార్డ్ దళాలు అప్రమత్తమయ్యాయి. ఎన్డీఆర్ఎఫ్ సెకెండ్ బెటాలియన్ కమాండెంట్ గుర్మీందర్ సింగ్ మాట్లాడుతూ.. 'ఎనిమిది బృందాలను, 200 మంది సిబ్బందిని మోహరించాం.. మరో 100 మందిని సిద్ధంగా ఉంచాం' అని తెలిపారు. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానుకు యెమెన్లోని ఓ చిన్న మత్స్యకార గ్రామం 'మోచా' పేరును సూచించారు. ఈ గ్రామం కాఫీ ఉత్పత్తికి గుర్తింపు పొందింది.

# డిసెంబరులో ఎన్నికలు రావొచ్చు..

పదవి రావాలంటే సముచిత స్థానంలో గెలిపించాలి. నేను మానవతా వాదిని.. దేశభక్తుడిని. ఏటా కార్యకర్తల ఆరోగ్యం కోసం రూ.కోటి ఖర్చు చేస్తున్నా. నేను సర్వస్వాన్ని వదిలి మీకోసం వచ్చా. 2014లో మద్దతిచ్చాం.. తప్పులు ఎండగట్టాం" అని పవన్ వివరించారు.

త్రిముఖ పోటీలో బలికావడానికి జనసేన సిద్ధంగా లేదు..

త్రిముఖ పోటీలో బలికావడానికి జనసేన పార్టీ సిద్ధంగా లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు."ఫ్యూడలిస్టిక్ సిద్ధాంతాలతో రాష్ట్రాన్ని వైకాపా నలిపేస్తోంది. వైకాపా ఈ ఎన్నికల్లో ప్రత్యర్థి అని గుర్తు పెట్టుకోవాలి. ఆంధ్రప్రదేశ్ను అధోగతి పాల్జేసింది, రాష్ట్రంలో గూండాయిజాన్ని పెంచి పోషించింది, రైతులు, నిరుద్యోగులను మోసం చేసింది వైకాపానే. ఇంత మోసం చేసిన ఆ పార్టీని ప్రత్యర్థిగా భావించాలా? తెదేపానా? హెలికాప్టర్ వెళ్తుంటే పచ్చని చెట్లు కొట్టేస్తారా? ప్రజల్లో పచ్చదనాన్ని చంపేస్తున్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న వైకాపాను గద్దె దించేయాల్సిందే. అనుకూల ప్రతికూల పరిస్థితులను తట్టుకున్న వారే నాయకులు. తెదేపా నాయకులను సీఎం చేసేందుకు జనసేన లేదు. మనకు ఎంత బలం ఉందో బేరీజు వేసుకోవాలి. 134 స్థానాల్లో పోటీ చేస్తే.. కనీసం 40 గెలిచినా సీఎం అయ్యేవాళ్లం. రాజకీయాల్లో వ్యూహాలు మాత్రమే ఉంటాయి, భేషజాలు ఉండవు. వ్యూహాలు నాకు వదిలి బాధ్యతలు మీరు తీసుకోండి. జూన్ నుంచి కార్యాచరణ రూపొందించి ముందుకెళ్తాం. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా జనసేన, తెదేపా, భాజపా పొత్తు ఉంటుంది. ఏం చేసినా చెప్పి చేస్తా.. మొదటి అడుగు వైకాపాను గద్దె దించడమే. పొత్తు కచ్చితమనేది ప్రకటించా.. ఇంకా ఆ స్థాయిలో చర్చలు జరగలేదు. విధివిధానాలు ఇంకా ప్రకటించలేదు. పొత్తుపై కొలిక్కి వచ్చాక ప్రజల మధ్య ఒప్పందం చేసుకుంటాం. మేం ఏం చేస్తామో ప్రకటించి పొత్తు పెట్టుకుంటాం. నాయకులు కావాలంటే వ్యూహమే కావాలి. వ్యూహం నేను అమలు చేస్తా.. ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి. నేను ఏ వ్యూహం వేసినా రాష్ట్ర హితం నాకు ముఖ్యం. అడ్డగోలుగా సంపాదించి మనల్ని బెదిరిస్తారా? ఇంకోసారి ఇలాంటి వ్యక్తి సీఎం అయితే ఏపీ కోలుకోలేదు. ఇప్పుడు కావాల్సింది ఎవరు సీఎం అనేది కాదు. ఇప్పుడున్న సీఎంను తీసేయడం మొదటి ఆలోచన. ఎవరు సీఎం అనేది ఆరోజు బలాబలాలను చూసి నిర్ణయించుకోవాలి. వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపడం ముఖ్యమైంది. పొత్తు ప్రభుత్వాన్ని గద్దెను ఎక్కించడం ముఖ్యం" అని పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## జిసిసి రివ్యూ మీటింగ్‌లో అరకు ఎంపీ మాధవి



సమావేశంలో ఎంపీ మాధవి

కొయ్యూరు, విజయభాను న్యూస్ : విశాఖ పట్నం లోని దసపల్లా హోటల్ నందు జరిగిన జిసిసి రివ్యూ మీటింగ్, జిసిసి ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు, జిసిసి నూతన ఉత్పత్తులను ఆవిష్కరించే కార్య క్రమంలో భాగంగా...

రాష్ట్ర డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర సహచర ప్రజా ప్రతినిధులతో అరకు ఎంపి గొడ్డేటి మాధవి హాజరయ్యారు.

ఈ కార్య క్రమంలో పాలకొండ, పాడేరు ఎమ్మెల్యేలు విశ్వసరాయి కళావతి, కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జిసిసి చైర్మన్ శోభా స్వాతిరాణి, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, జిసిసి అధికారులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ ప్రాముఖ్యతపై అవగాహన



కొయ్యూరు, విజయభాను న్యూస్ : శుక్రవారం కొయ్యూరు మండలం నల్లగొండ వివిఎస్ ఏరియాలో అటవీశాఖ ఆధ్వర్యంలో జీవనశైలి విధానంలో పర్యావరణ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కృష్ణదేవిపేట రేంజ్ అధికారి వెంకటరావు, డిఆర్ఓ రాజేష్‌లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అడవులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మ, సర్పంచ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా
# విద్యార్థులచే పుస్తక పఠనం



సబ్బవరం, విజయభాను న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం గ్రంథాలయం అధికారి వి శిరీష పర్యవేక్షణలో పలు పాఠశాల విద్యార్థులచే పుస్తకాలు చదివించడం, రాయించడం చేయించారు. పలు పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొ న్నారు.

ఈ సందర్భంగా... వి శిరీష మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానాన్ని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## భక్తులతో పూజలు అందుకుంటున్న
# గజపతినగరం అభయ ఆంజనేయస్వామి

### ఈనెల 14న గజపతినగరం అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జన్మదిన వేడుకలు



చోడవరం (విజయ భాను న్యూస్) : నిత్య, ధూప దీప నైవేద్యాలతో పూజలు అందుకుంటూ, గత 22 ఏళ్లుగా అఖండ జ్యోతితో వెలుగొందుతూ, అనుకున్నదే తడువుగా భక్తుల కోరికలను నెరవేరుస్తున్న గజపతినగరం జంక్షన్ లో గల అభయ ఆంజనేయ స్వామి జన్మ దినోత్సవ వేడుకలు ఈనెల 14 ఆదివారం(రేపు) ఘనంగా నిర్వహించనున్నట్లు, కార్యనిర్వహకులు దాడి సత్య నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము 5 గంటల నుండి ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకాలు, నిమ్మ కాయలు, తమలపాకులు, సింధూరంతో అష్టోత్తర, సహస్రనామ అర్చన, హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం భక్తులందరికీ భారీ అన్న సమారాధన ఉంటుందని, సాయంత్రం భజనావళి కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి, అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని తెలిపారు.

## జిఓ నెంబర్ 1 రద్దు చేయడం పట్ల
# హర్షం వ్యక్తం చేసిన నూకరాజు



భీమునిపట్నం, విజయబాను న్యూస్ : ప్రతిపక్షాల గొంతు నొక్కాలని వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబర్ 1 ని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేయడం హర్షనీయమనీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, గంటానూకరాజు అన్నారు. రాజ్యాంగ బద్ధంగా ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు నిరసనలు తెలియ జేయ వచ్చుని, వారి హక్కులను కాలరాసే అధికారం ఎవరికీ లేదని హై కోర్టు వ్యాఖ్యానించాడం తో ధర్మ పోరాటం గెలిచిందని అన్నారు. ఇప్పటికైనా వైసిపీ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు స్వస్తి పలకాలని అన్నారు. ఈమధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయా లకు ఇద్దరు ఐఎఎస్ అధికారులకు హై కోర్టు శిక్ష వేసిన సంగతి ముఖ్యమంత్రి గమనించాలని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు చాలామంది అధికారులు బలవుతున్నారన్న సంగతి మరచిపోకూడదని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ఏ ముఖ్యమంత్రి కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోలేదని, ర్యాలీలు, సభలు, సమావేశాలు, నిరసనలు చేయడం ప్రజా హక్కని, అది వారి జీవన సమస్య అని అన్నారు.

జి ఓ నెంబర్ 1ని కొట్టివేయడం ప్రజల గెలుపని గంటా నూకరాజు అన్నారు.

## చంద్రబాబు తో ముఖాముఖి సమావేశం లో పాల్గొన్న కోరాడ రాజబాబు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో ముఖాముఖి సమావే మోశం లో భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ వ్యవస్థాగత విషయాలపై కూలంకుశంగా చర్చ జరిపి, పార్టీ బలోపేతానికి నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాలను రాజబాబు వివరించారు.

# పెదగంట్యాడలో బీజేపి ప్రజా చార్జ్ షీట్

## - వైసీపీ ప్రభుత్వంపై వెల్లువెత్తిన ఫిర్యాదులు




గాజువాక (విజయభాను న్యూస్) : పెదగంట్యాడ కూడలిలో బీజేపి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా చార్జ్ షీట్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిదిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీనువాసరావు పాల్గొన్నారు. రాష్ట్ర ఎస్.సి మోర్చా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి ప్రకాష్ అధ్యక్షతన జరిగి ఈ కార్యక్రమంలో పొలిమేర శ్రీను మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చెప్పిన వాగ్దానాలను గాలికి వదిలేసిందని,రాష్ట్రం అన్ని రంగాలలో కుదేలయిందని అన్నారు. బాలచెరువులో ఉంటున్న రాజమ్మ జీవీఎంసిలో పారిశుధ్యం పనిచేసేవారని ఆమె ఉద్యోగం అన్యాయంగా తొలగించారని ఇల్లు కూడ లేదని ఆమె పిర్యాదు చేసారు. బానోజీతోటకు చెందిన మహిళ భర్త చనిపోయి మాడేళ్లయినా ఇంతవరకు వైఎస్ఆర్ బరోసా డబ్బు రెండు లక్షలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని పిర్యాదు చేసారు. నిరుద్యోగ యువత, టిడ్కో ఇంటికోసం డబ్బు కట్టినవారు ,రోడ్లు కాలువలు మరమ్మత్తులకోసం పలువురు పిర్యాదు చేసారు. నరసింగరావు మాట్లాడుతూ ఆదివారం వరకు ఆయా ప్రాంతాల్లో పిర్యాదులు స్వీకరిస్తామని చెప్పారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు పాతగాజువాకలో బారీ బహిరంగ సభ నిర్వహిస్తామని డిల్లీ నుండి ఎంపి జీవీఎల్ నరసింహారావు ఆసభలో ప్రజల నుండి పిర్యాదులు స్వీకరిస్తారని అన్నారు. బాధితులు అందరూ ధైర్యంగా వచ్చి పిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,జిలకర్ర భువనేశ్వరి, గరికిన. పైడిరాజు,రంజిత్,మహేష్, రాహుల్, రాజశేఖర్, రామస్వామి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు చీరలు పంపిణీ



గాజువాక (విజయభాను న్యూస్): హుడా కాలనీ వినాయక నగర్ లో ఏపీ స్టేట్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు అండి బోయిన అప్పారావు, ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ న్యాయవాది అండి బోయిన లక్ష్మి ల పెళ్లిరోజు సందర్బంగా శుక్రవారం నిరుపేదలకు చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కోకో వన్ డిపార్ట్మెంట్ డీజీఎం ఎంవీవి సత్యనారాయణ,సి ఆర్ జి డిపార్ట్మెంట్ ఏజీఎం నమ్మి తాతారావు, డి ఎన్ డబ్ల్యు ఏజీఎం అండిబోయిన అప్పారావు, వివిధ డిపార్ట్మెంట్ల సీనియర్ మేనేజర్ జి గణేష్ ,కేపీ రాజు,మల్లుల సూర్య నారాయణ,ఎన్వి రమణ,ఎన్ రాజు,ఎస్ వి ఎస్ మూర్తి,తోకడ అప్పారావు ,వానపల్లి పైడ్రాజు ,సార్ పిల్లి పైడయ్య, కడవల నాయుడు,నంబరు అప్పారావు, అండి బోయిన, శ్రీను ఏపీ స్టేట్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రెటరీ మరల భాస్కరరావు, ఆదినారాయణ, అప్పారావు, ధర్మ తేజ రమేష్, పవన్ రాజ ,సూర్యకాంతం, కవిత, లక్ష్మి ,ధన అలేఖ్య, పైడికొండ ,అధిక సంఖ్యల మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

# భూమి సమస్యలకు మోక్షం

## స్పందన ఫిర్యాదులపై వీడియో కాన్ఫరెన్స్ ఆర్డీవో



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, విజయభాను న్యూస్ : దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించేందుకు స్పందన ఫిర్యాదులపై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం మంచి వేదిక అని నర్సీపట్నం ఆర్డీవో హెచ వి జయరామ్ అన్నారు. శుక్రవారం స్థానిక డిఎస్పి ప్రవీణ్ కుమార్ తో కలిపి 19 మంది స్పందన దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నించారు.పాచిలి లక్ష్మి అనే మహిళ సమస్య పరిష్కారం చేశామన్నారు. నర్సీపట్నం మండలం అమలాపురంలో రెల్లు జగ్గారావు భూ సమస్య తానే స్వయంగా పరిశీలిస్తానన్నారు. నక్కపల్లి మండలం పెద దొడ్డిగల్లు శివారు సీతంపాలెంలో 15 మందికి సంబంధించిన సుమారు పది ఎకరాల భూమి 22 ఏ లో ఉన్న విషయాన్ని ఆయన గుర్తించారు. 2005 నుండి సమస్య పరిష్కారం లేదని బాధితులు తెలిపారు. స్వయంగా భూమిలోకి వచ్చి పరిశీలన చేస్తానని ఆర్డీవో వారికి హామీ ఇచ్చారు. ఈ విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్ యమ్ జాహ్నవి లబ్ధిదారులు ఎంతమంది వచ్చారు, వారి సమస్యలు ఏ విధంగా పరిష్కరించగలిగారు అనే విషయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పరిష్కారం కానీ ఫిర్యాదుదారులకు మళ్లీ పిలిచి పరిష్కరించే అవకాశం ఉన్నట్లు ఆర్డిఓ తెలిపారు.

# జీఓ నెం1 ను కొట్టివేయడం ఆంధ్రా ప్రజల విజయం

## - మాజీ మంత్రి కోండ్రు



రాజాం, విజయభాను న్యూస్ : ప్రజలను, ప్రతిపక్షాలను, ప్రజాసంఘాలను, ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై గొంతేత్తకుండా చేయాలనే దురుద్దేశంతో వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన జీఓ నెం 1ను హైకోర్టు కొట్టివేసియడం ప్రజా విజయం అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు,అప్రజాస్వామిక బద్ధంగా ఉన్న జీవో నెంబర్ 1ని జారీ చేసిన వైసీపీ ప్రభుత్వంను హైకోర్టు కొట్టి వేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దేశంలో అంతిమంగా గెలిచేది అత్యున్నతమైన అంబేద్కర్ రాజ్యాంగమే అన్నారు,ఒక నియంతగా ప్రజా స్వేచ్ఛను హరించే సీఎం జగన్ మోహన్ రెడ్డి కి ఇదో చెంపపెట్టు అన్నారు, ఇది ప్రజా విజయం గా గర్వించదగ్గ విషయం అని కోండ్రు మురళీమోహన్ అన్నారు.

## పల్లా శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వియ్యపు చిన్న



పరవాడ,విజయభాను న్యూస్ : విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా పరవాడ మండల తెలుగుదేశం అధ్యక్షులు వియ్యపు చిన్న గాజువాక టీడీపి కార్యాలయంలో కలిసి పుష్పగచ్చం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు శుక్రవారం పల్లా శ్రీనివాస్ ను గాజువాకలోని తెదేపా కార్యాలయంలో వియ్యపు చిన్న కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోని భవిష్యత్ రాజకీయాల్లో మరింత ఉన్నత స్థానంలో ఉండాలని ఈ సందర్భంగా వియ్యపు చిన్న ఆకాంక్షాంచారు.

# విజయభాను
## సంపాదకీయం

### ప్రజల జీవించే హక్కు ప్రమాదంలో...

ప్రజాస్వామ్యం, పౌరస్వేచ్ఛ, పౌరహక్కుల గురించి ప్రపంచానికి నిత్యం సుద్దులు చెప్పే అమెరికాలో ప్రజల జీవించే హక్కు ప్రమాదంలో పడింది. టెక్సాస్‌లో ఇటీవల ఓ ఉన్మాది జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన ఎనిమిదిమందిలో తెలుగు యువతి ఐశ్వర్య కూడా ఉండటం బాధాకరం.


ప్రపంచ జనాభాలో అమెరికా వాటా ఐదు శాతం. కానీ, ప్రపంచంలో ప్రైవేటు వ్యక్తుల దగ్గరుండే తుపాకుల్లో సగభాగం ఆ దేశంలోనే ఉంటాయి. ఏటా ఉన్మాదులు తుపాకులతో రెచ్చిపోతున్న ఘటనల్లో మూడో వంతు అమెరికాలోనే చోటుచేసుకుంటున్నాయి. కాల్పుల ఘటనల్లో మరణిస్తున్న వారినీ, తుపాకులతో కాల్చుకున్న వారిని కలిపి లెక్కిస్తే ఏటా 40,620 మంది ప్రాణాలు కోల్పోతున్నారని గత ఏడాది ఒక నివేదిక తెలిపింది. అంటే రోజూ సగటున 110 మంది తుపాకులకు ప్రాణాలు కోల్పోతున్నారు. పాఠశాలలు, కళాశాలలు, షాపింగ్ మాల్స్‌లో ఎటువైపు నుంచి ఏ ఉన్మాది కాల్చుచంపుతాడో, ఏ టీనేజర్ గుళ్ల వర్షం కురిపిస్తాడో అన్న ఆందోళనలోనే జనం బిక్కుబిక్కుమని గడపాలి. ఈ ఏడాది ఇప్పటివరకూ 202 మాస్ షూటింగ్ ఘటనలు జరిగాయి. తొలి మూడు నెలల్లోనే కాల్పుల వల్ల ఏడు వేలమందికిపైగా మరణించారు. టెక్సాస్‌లోనే 41 ఘటనలు జరిగాయి. ఈ ప్రాంతంలో వలసదారులు ఎక్కువగా ఉంటారు. ఇదే ప్రాంతంలోని పాఠశాలలో గత ఏడాది టీనేజర్ జరిపిన కాల్పుల్లో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఆయుధాలు నియంత్రించే చట్టం తేవాలని, ప్రమాదకర ఆయుధాలపై నిషేధం విధించాలని అమెరికా అధ్యక్షుడు తాజాగా కాంగ్రెస్‌ను కోరడం కంటితుడుపు చర్యే! ప్రపంచంలోనే అత్యంత హింసాత్మక దేశంగా అమెరికా అవతరించడానికి ప్రధాన కారణం అక్కడి పెట్టుబడిదారుల అత్యాశ, శ్వేత జాతి దురహంకార వాదం. 2016లో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, పలువురు రిపబ్లికన్ సెనెట్ అభ్యర్థులకు 50 మిలియన్ డాలర్లకుపైగా నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఖర్చు చేసింది. ప్రభుత్వాల విధానాలను, రాజకీయాలను తుపాకులే నిర్దేశిస్తుండటమే తుపాకుల సంస్కృతికి ఆజ్యం పోస్తోంది. గత ఏడాది వరుసగా వర్జీనియా, కొలరాడో, ఇల్లినాయిస్, టెక్సాస్, న్యూయార్క్, ఒక్లహోమా తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా కాల్పుల ఘటనలు జరగడంతో తుపాకుల కొనుగోలుపై పరిమితస్థాయి సంస్కరణలు తీసుకురావాలని సెనెట్‌లో ఒప్పందం కుదిరింది. మూడు దశాబ్దాల్లో తొలిసారి ఈ అంశంపై చర్చ సాగుతుండగానే, న్యూయార్క్ తుపాకుల చట్టాన్ని కొట్టేస్తూ ఆత్మరక్షణ కోసం తుపాకులు కలిగి ఉండటం ప్రాథమిక హక్కని సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది.

తుపాకీ ఉండటం ఆత్మరక్షణకు తప్పనిసరని, హోదాకు, గౌరవానికి చిహ్నమని ప్రజలు భావించేలా ఇక్కడి తుపాకీ పరిశ్రమ చేయగలిగింది. అమెరికాలో పౌరుల వద్ద 39 కోట్ల తుపాకులు చలామణిలో ఉన్నాయని, ప్రతి వందమంది పౌరుల వద్ద సగటున 120 తుపాకులు ఉన్నాయని 2018లో స్విట్జర్లాండ్‌కు చెందిన పరిశోధనా సంస్థ పేర్కొంది. అమెరికాలో ఏ రాష్ట్రంలోనూ తుపాకుల అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన నిర్దిష్ట వివరాలు లేవు. విచ్చలవిడిగా జరుగుతున్న కాల్పుల ఘటనలను నిరోధించడానికి పౌరుల వద్ద మరిన్ని తుపాకులు ఉండటమే పరిష్కారమని జాతీయ రైఫిల్ అసోసియేషన్ ప్రచారం చేస్తోంది. బ్రిటన్, స్వీడన్, జర్మనీ, బెల్జియం, కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో తుపాకులపై నియంత్రణ పెట్టినా అమెరికా బుద్ధి మారడం లేదు.

మరోవైపు పేద, ధనిక అంతరాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. శ్వేత జాతి దురహంకారం, ఇతర మతాలు, విదేశీ వలసదారులు, నల్లజాతీయులపై ద్వేషం, డబ్బు సంపాదన ఒక్కటే జీవితం అని బోధించే పెట్టుబడిదారీతత్వం... ఇవన్నీ గన్ కల్చర్‌కు దోహదపడుతున్నాయి. అత్యంత శక్తివంతమైన ఆ దేశంలో ఇప్పటికీ పేదరికం, సామాజిక అసమానతలు, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉన్న వారు, అశాంతితో ఉన్నవారు ఎందరో ఉన్నారు. నల్లజాతీయులు, మెక్సికన్లు, ఇస్తానియన్లు.. ఇలా ఎందరో అధ్వానమైన జీవితం గడుపుతున్నారు. అక్కడ చదువుల కోసం, ఉద్యోగాల కోసం వెళ్తున్న మన పౌరులు కూడా తూటాలకు బలవుతున్నారు. అమెరికన్ సమాజంలో తుపాకీ సంస్కృతిని తుదముట్టించాలి.

# శుక్రవారం జివిఎంసి టౌన్ ప్లానింగ్ స్పందనకు మూడు ఫిర్యాదులు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** :- జివిఎంసి పరిధిలో ఉన్న ఎనిమిది జోన్లలో పట్టణ ప్రణాళిక విభాగముపై అధికంగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. జివిఎంసి చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో డిసిపి లు ఏసీపీలు ప్లానింగ్ సిబ్బంది WPRS సిబ్బంది జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో 5వ జోన్ నుండి రెండు ఫిర్యాదులు, ఆరవ జోన్ నుండి ఒక ఫిర్యాదు అందినట్లు జివిఎంసి కమిషనర్ తెలిపారు. 8 జోన్ల పరిధిలో ఎలాంటి అనధికార నిర్మాణాలు, నిబంధన ఉల్లంఘన, భవన నిర్మాణ వ్యర్థాలు పై ఎటువంటి ఫిర్యాదులైన జివిఎంసి టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 కు ఫోన్ ద్వారా నేరుగా తెలియపరచని, అలాగే ఫోన్ నెంబర్ 81878 97569 కు వాట్సాప్ ద్వారా పూర్తి వివరాలతో సమస్యలను తెలియపరచవచ్చని కమిషనర్ తెలిపారు. స్పందన ద్వారా అందిన ఫిర్యాదులను సత్వర చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులకు ఆదేశించామని కమిషనర్ తెలియజేశారు.

# దేశంలోని ఏ ప్రభుత్వం చేయని సాహసం ఇది

- దళిత క్రైస్తవుల సమస్యను అసెంబ్లీలో పెట్టారు.
- పాస్టర్లందరికీ గౌరవ వేతనం అందిస్తున్నారు.
- సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలిపిన యలమంచిలి ప్రవీణ్



అమరావతి (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలోనే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డా. యలమంచిలి ప్రవీణ్ ప్రశంసించారు. దళిత క్రైస్తవులకు అండగా నిలుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. విశాఖపట్నంలో పర్యటించిన సీఎం జగన్ ను కలిసిన ప్రవీణ్ దళిత క్రైస్తవులకు సంబంధించిన పలు సమస్యలపై ప్రస్తావించారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా దళిత క్రైస్తవుల సమస్యని అసెంబ్లీలో ప్రవేశపెట్టడమే కాకుండా ఆ బిల్లుని పాస్ చేశారని గుర్తు చేశారు. అంతే కాకుండా సుప్రీంకోర్టులో ఉన్న ఆ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఇంప్లీడ్ చేసి చరిత్రని సృష్టించారన్నారు. అదే సమయంలో దేశంలోని ఏ ప్రభుత్వమూ చేయని సాహసం చేసి పాస్టర్లకి గౌరవ వేతనం ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. దాదాపు 25 వేల మంది పాస్టర్లకు గౌరవ వేతనం ఇంకా రావడం లేదని తెలియజేయగా.. ప్రతి ఒక్కరికీ వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. 1998లో తెలుగుదేశం ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ని తక్షణమే క్యాన్సిల్ చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. తమ వినతులపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించారని, వీటన్నింటినీ పరిష్కరించే దశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# విమ్స్'లో ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి



ఆరిలోవ (విజయభాను న్యూస్) :విశాఖపట్నం: అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో నర్సుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. రోగులకు మెరుగైన సేవలందించడంలో వారికెవరూ సాటిరారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందిస్తున్న నర్సింగ్ ఇన్‌చార్జి రాధ, స్టాఫ్‌నర్స్ వి.జ్యోతి, కల్యాణ్, తిరుమల, దుర్గ తదితరులు ఆయన ఘనంగా సత్కరించారు. ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి చిక్కాల విజయబాబు, 51 వ వార్డు సన్నపల కీర్తి, రాష్ట్ర కమిటీ నంబర్ కుట్టా కార్తీక్, ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జయరాజు, జిల్లా కార్యదర్శి కోయిలాడ వెంకటేశు, జిల్లా కార్యదర్శి బొడ్డేపల్లి లలిత, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మూల అప్పారావు, 51వ వార్డు సెక్రెటరీ పేడాడ మధుసూదన్ రావు, విశాఖపట్నం అధ్యక్షుడు పల్లా శ్రీను జన్మదిన వేడుకలో పాల్గొని సాలువ కప్పి పూలగుచ్చం అభినందించారు.

# 73వ వార్డులో జివిఎంసి కమిషనర్ అకస్మిక పర్యటన

విశాఖపట్నం : జివిఎంసి పరిధి గాజువాక జోన్ 73వ వార్డులోని సమతా నగర్, కృష్ణానగర్, ఉడా 30% రోడ్డు తదితర ప్రాంతాలలో శుక్రవారం జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ సమతా నగర్ రోడ్డులో ఎక్కడబడితే అక్కడ వ్యర్థాలు, చెత్త కుప్పలు ఉండుటను గమనించి వాటిని వెంటనే తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ను ఆదేశించారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ జరుగుతున్నప్పుడు రోడ్డుపై చెత్త కుప్పలు ఎందుకు దర్శనమిస్తున్నాయని ఆరా తీశారు. శానిటేషన్ సరిగా నిర్వహించడం లేదని, ఎప్పటికప్పుడే వ్యర్థాలు తొలగించాలని విభాగపు అధికారులను ఆదేశించారు. సమతా నగర్ డబల్ రోడ్డులో భవన నిర్మాణదారులు రోడ్లను ఆక్రమించి ఇసుక, పిక్క లాంటి మెటీరియల్ రోడ్ పై వేస్తున్నారని వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. ఇకపై భావన నిర్మాణదారులు రోడ్లపై ఇసుక తిక్క వేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దుకాణాల వద్ద తడి పొడి చెత్త డబ్బాలు ఉండాలన్నారు. వ్యర్థాలను నేరుగా తమ వద్దకు వచ్చే జివిఎంసి చెత్త తరలించే వాహనానికి అందించాలని, ఎవరి దుకాణం ముందు వారే శుభ్రం చేసుకోవాలని కమిషనర్ దుకాణదారులకు తెలియజేశారు.

అనంతరం డాబాగార్డెన్, సౌత్ రైల్వే రోడ్, రైల్వే స్టేషన్ రోడ్, బి.ఆర్.టి.ఎస్. రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించి రోడ్లులను ఏ విధముగా అభివృద్ధి పరచవచ్చో అవగాహన చేసుకొని అదే విధముగా రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

# ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సత్కారం



మధురవాడ (విజయభాను న్యూస్) : రాష్ట్రాన్ని విద్య హబ్ గా తీర్చి దిద్దడమే జగనన్న లక్ష్యమని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున అభిప్రాయపడ్డారు. శుక్రవారం మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి కొమ్మాదిలో ఉన్న డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ తో కలిసి అభినందించారు. ముందుగా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అవంతి మాట్లాడుతూ నవ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్యా రంగంలో నూతన ఒరవడి సృష్టించారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూల్ కి దీటుగా తీర్చిదిద్దారని, పేదవాడికి అందని ద్రాక్ష గా ఉన్న ఉన్నత చదువులను ఫీజు రీయింబర్స్మెంట్ ద్వార జగనన్న విదేశీ విద్యా దీవెన తో ప్రతీ పేద, మధ్య తరగతి వారు ఉన్నత విద్య అభ్యసించుకునే విదంగా చేసారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం విద్య పై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల లో కూడా ప్రతిభ ఉంది అనేలా రాష్ట్రంలో లోనే పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచేలా చేసారని హర్షం వ్యక్తం చేశారు. మాంత్రి మెరుగు నాగార్జున మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వంలో విద్యావిధానంలో పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం జగనన్న ని అనుసరిస్తున్నారని తెలిపారు. డా. అంబేద్కర్ గురుకుల పాఠశాల లో చదివిన విద్యార్థులు రాష్ట్రంలో ప్రథమ, ద్వితీయ స్థానం లలో నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# అందరికీ అందుబాటులో జగనన్న స్మార్ట్ టౌన్ షిప్

**- అచ్యుతాపురం పిసీపీఐఆర్ లో విఎంఆర్డిఏ ప్లాట్లను సిద్ధం**

**- వెబ్ సైట్, బ్రోచర్ పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, వికె పిసి పిఐఆర్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు**




అనకాపల్లి (విజయభాను న్యూస్): జిల్లాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మధ్య ఆదాయ వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా అచ్యుతాపురం పిసీపీఐఆర్ లో విఎంఆర్డిఏ ప్లాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్య క్రమంలో వి ఎం ఆర్ డి ఏ రూపొందించిన ప్లాట్ల అమ్మకాల వెబ్ సైట్, బ్రోచర్ పోస్టర్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతం అనకాపల్లికి 16 కి.మీ విశాఖకు 36 కి.మీ.దూరంలో మాత్రమే ఉంటుం దన్నారు మధ్య ఆదాయ తరగతుల వారికి అందుబాటులో ఉండే విధంగా చోడపల్లి, భోగాపురం గ్రామాలలో రూ 16.5 రూ 22 రూ 26.40 లక్షల ఖరీదులో 3రకాల 183 ఎంఐజి ప్లాట్లు సిద్ధం చేసినట్లు చెప్పారు ప్రజలు ఉద్యోగ వ్యాపార రంగాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వికె పిసి పిఐఆర్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు, విఎంఆర్డిఏ జాయింట్ కమిషనర్ రవీంద్ర, నోడల్ అధికారి శిల్ప, డిప్యూటీ డైరెక్టర్ బి.శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన అరకు ఎంపీ మాధవి



కొయ్యూరు, విజయభాను న్యూస్ : విశాఖ నగరం ఏయూ కన్వెన్షన్ నందు జరిగిన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు కుమారుడు కార్తీక్ వివాహానికి అరకు ఎంపి గొడ్డేటి మాధవి సహచర ప్రజాప్రతినిధులతో కలిసి హాజరై... నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఎంపితో పాటు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జిసిసి చైర్మన్ శోభాస్వాతిరాణి, ట్రైకర్ చైర్మన్ శతక బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం, విజయభాను న్యూస్ : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు మరియు వేదపండితులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ద,ప్రసాదములు అందజేశారు.

## జిఓ నెంబర్ 1 రద్దు చేయడం పట్ల

# హర్షం వ్యక్తం చేసిన నూకరాజు



భీమునిపట్నం, విజయబాను న్యూస్ : ప్రతిపక్షాల గొంతు నొక్కాలని వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబర్ 1 ని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేయడం హర్షనీయమనీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, గంటానూకరాజు అన్నారు. రాజ్యాంగ బద్ధంగా ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు నిరసనలు తెలియ జేయ వచ్చుని, వారి హక్కులను కాలరాసే అధికారం ఎవరికీ లేదని హై కోర్టు వ్యాఖ్యానించాడం తో ధర్మ పోరాటం గెలిచిందని అన్నారు. ఇప్పటికైనా వైసిపీ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు స్వస్తి పలకాలని అన్నారు. ఈమధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయా లకు ఇద్దరు ఐఎఎస్ అధికారులకు హై కోర్టు శిక్ష వేసిన సంగతి ముఖ్యమంత్రి గమనించాలని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు చాలామంది అధికారులు బలవుతున్నారన్న సంగతి మరచిపోకూడదని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ఏ ముఖ్యమంత్రి కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోలేదని, ర్యాలీలు, సభలు, సమావేశాలు, నిరసనలు చేయడం ప్రజా హక్కని, అది వారి జీవన సమస్య అని అన్నారు.

జి ఓ నెంబర్ 1ని కొట్టివేయడం ప్రజల గెలుపని గంటా నూకరాజు అన్నారు.

# పిఎం కిసాన్ కు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి

## చైన్ సా పరికరాన్ని చైర్మన్ చేతుల మీదుగా అందజేత



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం వ్యవసాయ అధికారిని వారి కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం ఘనంగా నిర్వహించారు.. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ చంద్రావతి మాట్లాడుతూ పీఎం కిసాన్ ఈ కేవైసీ ఇంకా చేయించుకుని రైతులు ఈనెల 15వ తేదీ లోపు చేయించుకోవాలని లేదంటే 14వ విడత నిధులు జమ్మకావని తెలిపారు.. వైయస్సార్ రైతు భరోసా 2023- 24 సంవత్సరానికి గాను లబ్ధిదారులను ఆర్బికలో ప్రదర్శిస్తామని అభ్యంతరాలు ఏవైనా ఉంటే స్వీకరించబడతాయని తెలిపారు.. పచ్చిరొట్ట ఎరువులైన జనుము, జిలుగు, పిల్లి పెసర కావలసిన రైతులు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.. ఈ సమావేశంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులందరూ విత్తనాల కొరకు సకాలంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు.. పెద ముసిడివాడ సిహెచ్సి సభ్యులకు చైన్ సా పరికరాన్ని చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు.. ఈ కార్యక్రమంలో సలహా మండి సభ్యులైన బండారు రాజశేఖర్ , పోల్ రెడ్డి అప్పారావు, కన్నూరు అయ్య బాబు తదితరులు పాల్గొన్నారు..

# దాబుగుడ తారు రోడ్డు పూర్తి చేయాలి

## గిరిజన సంఘం.. ఇంజినీరింగ్ అధికారులకు వినతి



అరకులోయ (విజయభాను న్యూస్) : మండలం లోని మాదల పంచాయతీ లోగల మజ్జివలస జంక్షన్ నుండి దాబుగుడ వరకు 2014 వ సంవత్సరంలో తారు రోడ్డు మంజూరు అయిన ఇప్పటివరకు.రోడ్డు పూర్తి అవ్వకపోవడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాం వర్షం వచ్చినప్పుడు మట్టి రోడ్డు బురద ఏర్పడి వాహనాలు రాకపోకలకు పాదాచారులకు తీవ్రఇబంది ఏర్పడుతుంది 108 వాహనం కూడా ఈ గ్రామాలకు వెళ్ళలేకపోతున్నాయి గుతేదారులకు ఎన్నోసార్లు తెలియచేసిన పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తున్నారు మంజూరు అయిన తారు రోడ్డు వెంటనే పూర్తి చేయాలని శుక్రవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందనారు జే. ఇ అభిషేక్. లేకపోవడంతో జూనియర్ అసిస్టెంట్ కాంతమ్మ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందనారు ఫోను ద్వారా జే ఇ అభిషేక్ తో మాట్లాడటం జరిగిందనారు వారం రోజుల్లో రోడ్డు ప్రారంభం చేయిస్తామని జే. ఇ హామీ ఇవ్వడం జరిగింది 2014 నుండి రోడ్డు సదుపాయం కల్పించాలని గిరిజనులు పోరాటం ఫలితంగా తారు రోడ్డు మంజూరు చేయడం జరిగిందని అన్నారు ఈ ప్రాంతంలో జే ఇ అభిషేక్ ఈ గ్రామాల పర్యటించి రోడ్డు మంజూరు చేయించడం జరిగింది అన్నారు.తారు రోడ్డు మంజూరు చేయించినందుకు అభిషేక్ అభినందనలు తెలియజేస్తు గిరిజనులు అభిషేక్. వచ్చిన తర్వాత మాదాల పంచాయతీలోగల గ్రామాలు దోమలజోరు రక్త కండి తుంగడ్డ కమల తోట తారు రోడ్లు మంజూరు చేయడంజరిగింది అన్నారు మంజూరు చేసినందుకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న గిరిజన సంఘం మండల నాయకులు జి గాసి గిరిజనసంఘం పంచాయతీ కార్యదర్శి కె రమేష్ గిరిజన సంఘం పంచాయతీ నాయకులు కె ప్రసాదు ఎస్ సీతారాం పి రాము తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



అల్లూరిజిల్లా. విజయుభాను. న్యూస్.. పాడేరు..: ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడి ఏ సమావేశ ముందిరంలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవలతో కలిసి 65 అర్జీలు స్వకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల పరిష్కరించలేదని రెండ సారి స్పందనకు రాకుండా అధికారులు అర్జీదారుల ఇళ్లకు వెళ్లి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పి. అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ డిడి, ఐ.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డి. వి. ఆర్. ఎం. రాజు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, పి. హెచ్. ఓ. ఎన్. అశోక్, ఐటిడి ఏ పరిపాలనాధికారి హేమలత, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ లీలా కృష్ణ, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, పాడేరు తాహశీల్దార్ వి. వి. త్రినాధరావు నాయుడు, హుకుంపేట తాహశీల్దార్ రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో స్వీకరించన అర్జీలు కొన్ని పి. క్రిష్ణ ఎన్ టి ఆర్ హౌసింగ్ బిల్లు 2 లక్షలు మంజూరు చేసారని, మరో రూ.50 వేల ముంజూరు చేయాల్సి ఉందని బకాయి బిల్లును జమ చేయాలని వినతి పత్రం అందజేసారు.జి. కె. వీధి మండలం వంచులు పంచాయతీ యల్లవరం కట్టువీధి గ్రామానికి ఏ. కె. వీధి మండలం పంచులు పంచాయతీ యల్లవరం కట్టువీధి గ్రామానికి తదితరులు అర్జీని అందజేశారు. పాడేరు మండల కేంద్రం తలారిసింగి హెలిప్యాడ్ వద్ద ఉన్న మినీ స్టేడియంను అభివృద్ధి చేయాలని ఫిజికల్ డైరెక్టర్లు టీ. సద్దు, పి. సూరిబాబు, జి. మన్మధరావు తదితరులు వినతి పత్రం సమర్పించారు.

ముంచింగుట్టు మండలం కించాయి పుట్టు, గుమ్మ సిరసా పుట్టు గ్రామాలకు తాగునీటి సదుపాయాలు కల్పించాలని, ముంచంగి పుట్టు మండల కేంద్రం ఆర్ ఎస్ కార్యాలయం ముందున్న ప్రభుత్వ భూమిని డబ్ల్యూ ఎస్ ఆక్రమిస్తున్నారని, అక్రమణలకు గురికాకుండా తగిన చర్యలు చేపట్టాలని గిరిజన సంఘం ఉపాధ్యాక్షులు ఎం. ఎం.శ్రీసు వినతిపత్రంలో కోరారు.

# సిబిఎస్ఇ పదవ తరగతి ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థుల సంచలనం



491 మార్కులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థినిని అభినందిస్తున్న శ్రీ చైతన్య ప్రతినిధులు

**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** ఐఐటిలలో అడ్మిషన్లు సాధించడమే లక్ష్యంగా ఏర్పడిన శ్రీచైతన్య స్కూల్, టెక్నో విద్యార్థులు నేడు విడుదలైన 10వ తరగతి (సిబిఎస్ఈ ) పరీక్షా ఫలితాలలో కూడా అత్యధిక మార్కులతో అద్భుత విజయాన్ని సాధించారు.

ఒక్క విశాఖపట్నం సిటీ నుండే 491 మార్కులతో చరిత్ర తిరగరాశారు. 485కి పైగా 6 గురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. అలాగే 17 మంది విద్యార్థులు 480 పైగా మార్కులు సాధించి అగ్రస్థానాన నిలిచారు.

అంతేకాక 470 (94%) మార్కులకు పైగా 49 మంది విద్యార్థులు మరియు 450 (90%) మార్కులకు పైగా 91 మంది విద్యార్థులు సాధించి రికార్డు సృష్టించారని శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్.ఎమ్.వి. సురేష్ తెలిపారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లక్ష్యంగా ప్రిపేర్ అయ్యే మా విద్యార్థులు 10వ తరగతి (సిబిఎస్ఇ)పరీక్షలలో కూడా నెం.1 ఫలితాలను సాధించడం నిజంగా సంచలనమేనని పేర్కొన్నారు. అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపకులకు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత చైర్మన్ డాక్టర్ బి.ఎస్.రావు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరక్టర్ శ్రీమతి సీమ మాట్లాడుతూ తాము ప్రత్యేకంగా రూపొందించిన టెక్నో, సి-బ్యాచ్, సి-ఐపియల్ మరియు మెడికాన్ వంటి ప్రోగ్రామ్స్, ఫేజ్ రివిజన్ ప్రోగ్రామ్స్ మరియు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వహించి ప్రోత్సహించడం ద్వారానే తాము ఇటువంటి ఫలితాలను సాధించగలిగామని ఆమె తెలియజేశారు. అలాగే జాతీయ, అంతర్జాతీయ ఒలింపియాడ్ పరీక్షలలో కూడా శ్రీచైతన్య విద్యార్థులే అత్యధిక ర్యాంకులను సాధిస్తూ ఇండియాలోనే నెం.1 స్కూల్స్ నిలిపారన్నారు.ఈ సందర్భంగా రీజనల్ ఇన్చార్జెస్ - ఆలీ, ఆశిబాబు, రమణ, ప్రసాద్, అకడమిక్ కోఆర్డినేటర్ రాజేష్, ప్రిన్సిపాల్స్ - సూర్యనారాయణ, నాగేశ్వరరావు, శ్రీలక్ష్మి, మరియు అకడమిక్ డీన్లు విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.



జ్వలిత కాండ్రేగుల (491)



వైష్ణవి సిన్హా (488)



అవంతిక సింగ్ చాండేల్ (487)



లక్ష్మీయువరాజ్ బమ్మిడి(485)



మోక్ష రాజాగిరి (485)



ప్రజిత్‌దాస్ లోపింటి (485)

## ప్రత్తిపాడు నియోజకవర్గం మార్కెట్ యాడ్ కమిటీ డైరెక్టర్ శ్యామల సతీష్ ని సన్మానించిన

# జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి అధ్యక్షుడు ఆకుమర్తి చిన్న



అన్నవరం, విజయభాను న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరంలో స్థానిక పలివెల స్వగృహం నందు రాజమండ్రి నుండి వచ్చిన జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి అధ్యక్షులు ఆకుమర్తి. చిన్న మాదిగ బృందం పలివేల. సతీష్,శ్రీమతి శ్యామల ను మర్యాద పూర్వకముగా కలిసి ఇటువంటి పదవులు ఎన్నో చేయాలని ఆ దేవుని కోరు కుంటూ ప్రత్తిపాడు నియోజకవర్గ మార్కెట్ యాడ్ కమిటీ డైరెక్టర్ గా శ్రీమతి పలివెల శ్యామల సతీష్ ని నియమించినందుకు శాలువా కప్పి పూలమాలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల అయినప్పటికీ మొట్టమొదటిగా మాదిగలను గుర్తించి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇచ్చినందుకు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు పర్వత. పూర్ణచంద్ర ప్రసాద్ కు జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి అధ్యక్షులు మరియు పలివెల శ్యామల సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అన్నవరం ఏడవ వార్డు నెంబరు గంపల. అన్నవరం,గంపల. ఠాగూర్,ఐ. రాజు,పలివెల, కామరాజ్ స్థానిక మాదిగ పేట పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మోదమ్మ జాతరకు జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు.. గిరిజన ఆరాధ్యదైవం ఉత్తరాంధ్ర ఇల వేల్పు శ్రీశ్రీశ్రీమోద కొండమ్మ వారి జాతర మహోత్సవాన్ని ఈనెల 14,15,16 తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నామని జాతరకు రావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు పాడేరు శాసన సభ్యురాలు ఆలయ కమిటీ అధ్యక్షురాలు కె. భాగ్యలక్ష్మి ప్రత్యేకంగా ఆహ్వానించారు. శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డి ఆర్ ఓ పి. అంబేద్కర్ లకు ఆహ్వాన పత్రికలను అందజేసి జాతరకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో,,,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహచలం నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు ఉదితరులు పాల్గొన్నారు..

# న్యాయ పోరాటంతో మా ఆస్తులను కాపాడుకుంటాం

## సీబీసిఎన్‌సి ప్రతినిధులు నిరసన



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** అవనిగడ్డ నుంచి సోంపేట వరకు ఉన్న పురాతన సీబీసిఎన్ సి ఆస్తులు పరిరక్షించుకోవాలని సి బి సి ఎన్ సి ప్రాపర్టీస్ ప్రొటెక్షన్ ఫారం పిలుపునిచ్చింది. శుక్రవారం సి బి సి ఎన్ సి ప్రాపర్టీస్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో జీవీఎంసీ ఆఫీస్ గాంధీ విగ్రహం దగ్గర శాంతియుత మౌన నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం ప్రతినిధులు ప్రసన్నకుమార్, డాక్టర్ జి డేవిడ్ లు మాట్లాడుతూ విశాఖ నడిబొడ్డున ఉన్న పురాతన హిల్ క్రిస్ట్ లోని సి బి సి ఎన్ సి ఆస్తులు అన్యాకాంతంగా అక్రమించుకున్నారని, ఆ స్థలం హక్కుదారుగా చెప్తున్న రత్నాకర్ హెగ్డే నిబంధనలకు విరుద్ధంగా రూపొందించిన పత్రాలు చెల్లవన్నారు. ఆ స్థలం లో అక్రమంగా నిర్మిస్తున్న ఎం వీ వీ అపార్ట్మెంట్ నిర్మాణాలను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. రత్నాకర్ హెగ్డే భూకబ్జా చెల్లదని కోర్టులు ఇచ్చిన తీర్పులను వెంటనే అమలు చేయాలని కోరారు. అందరికీ న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ సమస్యలపై దృష్టి సారించి సిబిసియన్ సి ఆస్తులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో హెూరెత్తించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ గా చేరుకొని వినతిపత్రం అందజేశారు... ఈ కార్యక్రమంలో

రెవ. డాక్టర్ అడ్డూరి ప్రసన్న కుమార్, ప్రొఫెసర్ డేవిడ్ లివింగ్ స్టో జనరల్ సెక్రటరీ, సి బి సి ఎన్ సి, గిడియోన్ రాజు, న్, వి.రవీంద్ర బాబు, బెంజమిన్, నవీన్ కుమార్, రెవ. మాణిక్య రావు, రెవ. జైపాల్ బాబు, రెవ. యేసు దాస్,కె ఎస్. పాల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న 75 కేజీల గంజాయి పట్టివేత



**అనంతగిరి విజయభాను న్యూస్ :** శుక్రవారం ఎస్ఐ కి రాబడిన, అక్రమ గంజాయి రవాణా గురించి నమ్మదగిన సమచారం వచ్చినందున అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర మెయిన్ రోడ్డు వద్ద వచ్చి పోయే వాహనములు తనిఖీ చేయు చుండగా, ఉదయం సుమారు 08:00 గంటల సమయంలో అరకు వైపు నుండి ఎస్.కోట వైపుకు వచ్చుచున్న 1.DL 4 CNE 3297 కారు లో ముగ్గురు వ్యక్తులు 1) గౌరవ్ అనిల్ కుమార్ 2) షేక్ జుమ్మున జెనాల్ 3) మహమ్మద్ సలీం ఖాన్ మహమ్మద్ కలీం అనే ముగ్గురు వ్యక్తులు ఉత్తరప్రదేశ్ చెందినవారు 2) OD 10 P 1359, అనే నెంబరు గల 1) బాబు ముదులై నంద ముదులై 2) సదా శివ మట్టం లైమన్ మట్టం అను ఇద్దరు ఒడిశా కి చెందినవారు పైలట్ వస్తూ. ఈ ఐదు గురు వ్యక్తులు 75 కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా అనంతగిరి పోలీసు వారు పట్టుకొని, సదరు వ్యక్తులు నుండి 75 కేజీల గంజాయిని ఒక కారు, ఒక బైక్ ను వశపరుచుకొని, సదరు వ్యక్తులను అరకు మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచి, అనంతరం విశాఖపట్నం సెంట్రల్ జైలుకు పంపడమైనది.

## జి ఒ నెం 1 కొట్టి వేస్తూ హై కోర్టు ఇచ్చిన తీర్పుపై

# భీమిలీ టీడీపీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు హర్షం



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : వైసిపి ప్రభుత్వం నిరంకుశంగా జారీ చేసిన జి ఒ నెం 1 కొట్టి వేస్తూ హై కోర్టు ఇచ్చిన తీర్పుపై భీమిలీ టి డి పి నియోజక వర్గ ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం మీడియాతో ఆయన మాట్లాడుతూ రోడ్ షోలు, బహిరంగ సభలు, ప్రదర్శనలు ,నిషేదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెం 1 రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ లు హైకోర్టు కొట్టి వేసి ప్రజాస్వామ్య విలువలు కాపాడిందని కొనియాడారు. పౌరుల ప్రాథమిక హక్కు లకు భంగం కలిగించేలా జిఓ రూపొందించారని ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే పోలీస్ యాక్ట్ 30కు భిన్నంగా జీవో నెం.1 జారీ చేశారని హైకోర్టు వాఖ్యనించడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టన్నారు ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని గౌరవించాలని రాజబాబు కోరారు. ఈ కార్యక్రమంలో

టి డీ పి రాష్ట్ర కార్యదర్శి గంటా. నూకరాజు, మారోజు సంజీవ్ కుమార్, కాసరపు.ఎల్లాజీ, పోతురాజు, పొలిరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్ర వర్మను మర్యాదపూర్వకంగా కలిసిన

# ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ ప్రతినిధి బృందం



**విశాఖపట్నం, విజయభాను న్యూస్ :** విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్ర వర్మని శుక్రవారం ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ ప్రతినిధి బృందం కలిసింది. జర్నలిస్టుల సంక్షేమాల కోసం, హక్కుల కోసం, వృత్తి నైపుణ్యం కోసం, వినోదం కోసం, క్రీడల కోసం, ఇలా వివిధ రకాల సంఘాలు ఉన్నప్పటికీ కేవలం సామాజిక బాధ్యతతో ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధి కోసం "జనం కోసం మనం" నినాదం తో యూజేఎఫ్ దశాబ్ద కాలంగా పనిచేస్తుందని వివరించారు. అక్షరాలను నమ్ముకున్న కలం కార్మికులు కలిసి ఉండాలని, పాత్రికేయులకు కనీస ఆర్థిక భరోసా లేకపోయినా జర్నలిస్టు యొక్క వృత్తి -ప్రవృత్తి సమాజ హితంగా గొంతు లేని ప్రజల గొంతు గా పనిచేయడంలో ఉన్న ఆత్మసంతృప్తిని తెలియజేయడం జరిగింది. సమాజానికి చెవులు, కళ్ళై పనిచేసే పాత్రికేయులు గా వెనుకబడిన ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధి కోసం రాజకీయ శూన్యత అధికమించేందుకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను వెలుగు లోకి విధంగా యూ జేఎఫ్ చేస్తున్న కార్యక్రమాలను ఎంతో ఆసక్తిగా విన్నారు. త్రివిక్రమ్ స్పందించి మంచి కార్యక్రమాలు చేస్తు న్నారని అభినందించారు.. 2023 -24 ఉత్తరాంధ్రలోని పాత్రికేయుల సెల్ నెంబర్లతో ప్రముఖ పాత్రికేయుల వివరా లతో రూపొందించిన జర్నలిస్టు హ్యాండ్ బుక్ కమ్ డైరీ నీ చూసి మంచి ప్రయత్నం అని తెలియజేశారు. సీపీ గారిని కలిసిన యూజేఎఫ్ ప్రతినిధి బృందంలో డాక్టం ఎంఆర్ఎన్. వార్మ, చౌదరి లక్ష్మణరావు, కె.రాము, సురేష్ ఉన్నారు..



# లోకేష్ పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వంకు ఒణుకు మొదలైంది

## - మాజీ మంత్రి కోండ్రు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీ మోహన్ శుక్రవారం నాడు నియోజక వర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర రెట్టింపు ఉత్సా హంతో ముందుకు అడుగులేస్తూ ఎన్నో కష్టాలు ఓర్చుకుని చిరునవ్వుతో జనం సమస్యలపై గళమెత్తుతూ ముందుకు సాగుతోన్న లోకేష్ పాదయాత్ర 100 వ రోజుకు చేరువకు దగ్గరలో ఉన్న సంధర్భంగా లోకేష్ పాదయాత్ర కు సంఘీభావం వ్యక్తం చేస్తూ సోమవారం నాడు రాజాం,రేగిడి,వంగర మరియు సంతకవిటి మండలం మరియు గ్రామీణ ప్రాంతాల నాయకులు కార్యకర్తలు అభిమానులు బూరాడ జంక్షన్ నుండి బొబ్బిలి రోడ్డులో గల పోలిపల్లి పైడితల్లి అమ్మవారి దేవాలయం వరకు భారీగా పాదయాత్ర నిర్వహించాలని కోండ్రు మురళీమోహన్ పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో కోండ్రు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వంకు ఒణుకు మొదలైందని అన్నారు, రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు, గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వం పదిలక్షల కోట్లకు పైగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ప్రజలను నట్టేట ముంచారన్నారు. రాష్ట్రంలో అన్యాయాలు,అక్రమాలు,దోపిడీలు విపరీతంగా పెరిగాయని దుయ్యబట్టారు,ఎస్సీ,ఎస్టీ,బీసీ నిధులను దారి మళ్లించడం తో పాటు రాష్ట్రాన్ని సంక్షోభం లోకి నెట్టరన్నారు,అన్ని వర్గాల ప్రజలు వైసీపీ పాలనపై విసుగెత్తి పోయారన్నారు, భవిష్యత్తులో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు ఓటుతో గట్టిగా బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు,జె టాక్స్ లతో ప్రజలపై పన్ను భారాన్ని పెంచుతూ నిత్యావసర ధరలు అమాంతం పెరిగిపోయాయన్నారు, రాష్ట్ర భవిష్యత్తు మళ్లీ చంద్రబాబు తోనే సాధ్యం అని రాష్ట్ర ప్రజలకు స్వర్ణయుగం రావాలంటే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోండ్రు ఆకాంక్షించారు,వైసీపీ నియంతపాలనకు భవిష్యత్తులో పూర్తిగా చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని కోండ్రు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో రాజాం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

విశాఖపట్నం, శనివారం 13 మే 2023 విజయభాను 7

## 9 ఏళ్ల తరువాత..హీరోయిన్‌గా మీరా జాస్మిన్



తెలుగు, తమిళం, మలయాళం ఇండిస్ట్రీలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన మీరాజాస్మిన్ 9 ఏళ్ల తరువాత మళ్లీ హీరోయిన్‌గా రాబోతున్నారు. తాజా సమాచారం ప్రకారం ప్రస్తుతం ఆమె తమిళంలో ఓ సినిమా చేసేందుకు సిద్ధ మయ్యారు. ఇందులో నయనతార కూడా నటిస్తున్నట్లు తెలుస్తోంది. వైనాట్ స్టూడియోస్ పతాకంపై శశికాంత్ మెగాఫోన్ పట్టి నిర్మిస్తున్న చిత్రం టెస్ట్ క్రికెట్ నేపథ్యంలో రూపొందుతోందని సమాచారం. ఇందులో మాధవన్, సిద్ధార్థ్, నయనతార ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. గాయని శక్తి శ్రీ సంగీత దర్శకురాలిగా మీరా జాస్మిన్ కనిపించనున్నారు.

## విద్యాబాలన్ కొత్త మూవీ అప్డేట్



బాలీవుడ్ నటి విద్యాబాలన్ నటించిన మర్డర్ మిస్టరీ 'నియత్' జూలై 7న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రానికి అను మీనన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో, నటి చాలా కాలం తర్వాత పెద్ద తెరపై తిరిగి వస్తున్నట్లు మీకు తెలియజేద్దాం.

ఈ చిత్రాన్ని ప్రైమ్ వీడియో మరియు విక్రమ్ మల్హోత్రా నేతృత్వంలోని అబుండాంటియా ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించాయి. ఇందులో రామ్ కపూర్, రాహుల్ బోస్, నీరజ్ కబీ, షహానా గోస్వామి, అమృత పూరి, దీపన్నిత శర్మ, నిక్కీ వాలియా, శశాంక్ అరోరా, ప్రజక్తా కోలి మరియు దనేష్ రజ్వీ కూడా నటించారు. అను మీనన్ ఇటీవలి దర్శకత్వ క్రెడిట్‌లలో అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన సిరీస్ 'కిల్లింగ్ ఈవ్' యొక్క అనేక ఎపిసోడ్‌లు కూడా ఉన్నాయి. 'నియత్'కి అను మీనన్, ప్రియా వెంకటరామన్, అద్వైత్ కలా మరియు గిర్వాణి ధ్యాని రాశారు మరియు సంభాషణలను కౌసర్ మునీర్ రాశారు.

'నియాత్' అనేది ఒక బిలియనీర్ పార్టీలో రహస్య హత్యలను పరిశోధించే డిటెక్టివ్ (విద్యా బాలన్) యొక్క సస్పెన్స్‌తో కూడిన కథ.

ప్రైమ్ వీడియోలో డిజిటల్‌లో నియాత్ ద్వారా ప్రీమియర్ అయిన మూడు సూపర్ హిట్ చిత్రాలతో విద్యాబాలన్ మళ్లీ థియేటర్లలోకి వచ్చింది. 'నియత్' ప్రపంచాన్ని ప్రేక్షకులకు మొదటి సంగ్రహావలోకనం అందించే ఈ చిత్రం యొక్క టీజర్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రం జూలై 7న విడుదల కానుంది.

## మూడోస్థానంలో టీమిండియా

### ఐసిసి వన్డే ర్యాంకింగ్స్ విడుదల



అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ మూడోస్థానంలో నిలిచింది. ఐసిసి గురువారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత్ 113పాయింట్లతో మూడో స్థానానికి పడిపోగా.. పాకిస్తాన్ జట్టు 116పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకింది. ఇక ఆస్ట్రేలియా జట్టు 118పాయింట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. పాకిస్తాన్ జట్టు స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌ను 5-0తో చేజిక్కించుకోవడంతో ఆ జట్టు 112పాయింట్ల నుంచి ఏకంగా 116పాయింట్లకు ఎగబాకడంతో భారత్ ర్యాంక్ పడిపోయింది. ఐసిసి వార్షిక వన్డే పురుషుల టీమ్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అయిదు సార్లు వన్డే ప్రపంచకప్ చాంపియన్ ఆస్ట్రేలియా.. గత ఏడాది 113 పాయింట్ల నుంచి 118 పాయింట్లకు రేటింగ్ పెంచుకుంది. దీంతో పాకిస్థాన్‌పై స్వల్ప లీడింగ్‌ను సాధించింది.

## జూలై 7న ప్రపంచవ్యాప్తంగా రంగబలి విడుదల




యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో నాగ శౌర్య 'రంగబలి' అనే ఆసక్తికరమైన ప్రాజెక్ట్ కోసం డెబ్యూ దర్శకుడు పవన్ బాసంశెట్టితో కలిసి పనిచేస్తున్నారు. ఉగాది విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో, పల్లెటూరి నేపథ్యంలో సాగే కథతో రంగబలి ఫన్ రైడ్‌గా ఉండబోతోందనే సూచనను అందిస్తోంది. విభిన్నమైన కాన్సెప్ట్ లతో విభిన్నమైన చిత్రాలను తెరకెక్కించడంలో మంచి అభిరుచి ఉన్న ఎస్ ఎల్ వి సినిమాస్ కు చెందిన సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని అత్యంత వైభవంగా నిర్మిస్తున్నారు.

లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే.. రంగబలి జూలై 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల వుతోంది. నాగ శౌర్య ట్రెండీ గెటప్ లో కనిపిస్తున్న పోస్టర్ ద్వారా మేకర్స్ ఈ వార్తను అధికారికంగా ప్రకటిం చారు. ఈ సినిమాలో నాగ శౌర్య విభిన్నమైన పాత్ర లో నటిస్తున్నాడు అందుకు అతను మేకోవర్ చేసాడు. ఈ చిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు వివిధ క్రాఫ్ట్ లలో పని చేస్తున్నారు. దివాకర్ మణి సినిమాటోగ్రఫీ, పవన్ సి,హెచ్ సంగీత దర్శకుడు. ఎడిటర్ కార్తీక శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్. ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది.

## మళ్ళీ పెళ్లి థియేట్రికల్ ట్రైలర్ విడుదల



నవరస రాయ డా. నరేష్ వికె, పవిత్ర లోకేష్ తో కలిసి మెగా మేకర్ ఎమ్ఎస్ రాజు దర్శకత్వంలో చేసిన గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్ట్ మళ్లీ పెళ్లి మే 26న థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. విలక్షణమైన కథాంశంతో తొలిసారిగా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని విజయ కృష్ణ మూవీస్ బ్యానర్ పై నరేష్ స్వయంగా నిర్మించారు. సినిమా, టీజర్ తో పాటు పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈరోజు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.

**ట్రైలర్ ఎలా ఉదంటే ..** మూడు ప్రధాన పాత్రలను పరిచయం చేసేలా టీజర్ ఉండగా, ట్రైలర్ కథాంశాన్ని వెల్లడిస్తుంది. నరేష్ తన సహనటి పవిత్రా లోకేష్‌లో నిజమైన ప్రేమను తెలుసుకున్న సూపర్ స్టార్, తోటి వ్యక్తికి కూడా చక్కటి భావాలు ఉన్నాయని గ్రహిస్తాడు.. ఇద్దరికీ అప్పటికే పెళ్లి అయింది మరియు పవిత్ర లోకేష్ నరేష్ పట్ల తన భావాలను దాచడానికి ప్రయత్నిస్తుంది. నరేష్ మాజీ భార్య వనిత విజరుకుమార్ మీడియాను ఆశ్రయించ చడంతో విషయాలు గందరగోళంగా మారాయి.

కథాంశం చాలా ఆసక్తిని కలిగి స్తుంది మరియు కథనం మరింత ఆకర్షణీ యంగా ఉంది. నరేష్, పవిత్ర లోకేష్ పాత్రలను ఎంఎస్ రాజు ఆసక్తికరంగా డిజైన్ చేశారు. సూపర్‌స్టార్ పాత్రలో నరేష్ బాగా కనిపించాడు, పవిత్ర లోకేష్ తన పాత్రను సమర్ధవంతంగా పోషిం చారు.. మరికొందరు తమ తమ పాత్రల్లో కన్విన్సింగ్‌గా కనిపించారు.

## ఆ దర్శకుడితో మాట్లాడుతూ ఏడ్చేశా కృతిశెట్టి



'ఉప్పెన'తో నటిగా ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే విశేష క్రేజ్ సంపాదించుకున్న నటి కృతిశెట్టి. తనకు బాగా దగ్గరైన ఓ పాత్ర గురించి తాజా ఇంటర్వ్యూలో చెప్పారు. నటులెవరికైనా తాము పోషించిన పాత్రల్లో కొన్ని మనసుకు బాగా దగ్గరవుతాయి. ఒక్కోసారి అవి భావోద్వేగానికి గురిచేస్తుంటాయి. 'బంగార్రాజు' సినిమాలోని నాగలక్ష్మి పాత్ర తనకు ఇలాంటి అనుభూతినే పంచిందన్నారు హీరోయిన్ కృతిశెట్టి చిత్రీకరణ పూర్తైన తర్వాత ఆ సినిమాని చూసి, వెంటనే దర్శకుడు కల్యాణ్ కృష్ణకు ఫోన్ చేశానని, ఆయనతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురై ఏడ్చానని చెప్పారు. తన తాజా చిత్రం 'కస్టడీ' ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో నాగలక్ష్మి క్యారెక్టర్‌ని కృతిశెట్టి గుర్తుచేసుకున్నారు. పూర్వీకులు రక్షణగా ఉంటారనే దాన్ని తాను నమ్ముతానని, సంబంధిత సన్నివేశాలు 'బంగార్రాజు'లో ఉండడం వల్ల కనెక్ట్ అయ్యాయని వివరించారు. ఫెయిల్యూర్‌పై స్పందిస్తూ.. ప్రతి సినిమాకీ ఒకే విధంగా కష్టపడతానన్న ఆమె విజయం అనేది తన చేతుల్లో ఉండదన్నారు. నటి అనుష్కశెట్టిని కలవాలనుందనే మనసులో మాట బయటపెట్టారు. రాజకుమారి తరహా పాత్రల చేయాలనేది తన డ్రీమ్ అన్నారు.

అక్కినేని నాగార్జున ఆయన తనయుడు నాగచైతన్య కలిసి నటించిన చిత్రమే 'బంగార్రాజు'. అందులో చైత్యకు జోడీగా కృతి కనిపించారు. గతేదాది సంక్రాంతికి విడుదలైన ఈ సినిమా మంచి విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఈ హిట్ సినిమా తర్వాత చైతన్య, కృతి కలిసి 'కస్టడీ'లో నటించారు. తమిళ దర్శకుడు వెంకట్ ప్రభు తెరకెక్కించిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రంలో కానిస్టేబుల్ శివగా చైతన్య, రేవతిగా కృతి కనిపిస్తారు. అరవిందస్వామి, శరత్‌కుమార్, ప్రియమణి కీలక పాత్రలు పోషించారు.

## అనుభవాలే మార్చేశాయి

### రష్మిక మందన్న



సవాళ్లని ఎదుర్కోవడం అలవాటు చేసుకుంటే ఏదీ పెను సమస్యగా అనిపించదని చెబుతోంది రష్మిక మందన్న. దక్షిణాది నుంచి బాలీవుడ్ వరకూ అభిమానుల్ని సంపాదించుకున్న కథానాయిక తను. ప్రతికూలమైన అనుభవాలతో అప్పుడప్పుడూ బాధ పడినా, ఏకాగ్రతతో మెలగడం మాత్రం మరవలేదని చెప్పు కొచ్చింది. కెరీర్ ఆరంభం రోజులతో పోలిస్తే మీలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయని అడిగితే... "అప్పట్లో చిన్న చిన్న సమస్యలే పెద్ద కష్టాలుగా అనిపించేవి. కానీ అనుభవాలు నా దృక్కోణాన్నే మార్చేశాయి. ఆలోచించి అడుగులేస్తే ప్రతి సమస్యకీ పరిష్కారం ఉంటుందని గ్రహించి, క్రమపద్ధతిలో పని చేయడాన్ని అలవాటు చేసుకున్నా. దాంతో సగం సమస్యలు తగ్గాయి. వరుసగా సినిమాలు చేస్తున్నప్పుడు అలసటగా అనిపించేది. వ్యక్తిగత సమయం కూడా దొరకడం లేదే అనిపించేది. కానీ ఇప్పుడు పలు భాషల్లో పనిచేస్తున్నా. ప్రయాణాలు, చిత్రీకరణలతో ఇదివరకటి కంటే బిజీగా గడుపుతున్నా. కొత్త సవాళ్లు ఎదురయ్యేకొద్దీ ఒకప్పటి సమస్యలు అసలు సమస్యలే కాదు కదా అనిపిస్తోంద"ని చెప్పుకొచ్చింది రష్మిక మందన్న.

**షాహిద్ సరసన?**

రష్మికకు దక్షిణాదిలోనే కాదు ఉత్తరాదిలోనూ క్రేజ్ బాగుంది. ప్రస్తుతం రణ్‌బీర్‌కపూర్‌తో 'యానిమల్' చిత్రంలో నటిస్తున్న ఆమెకు మరో కొత్త అవకాశం వచ్చినట్లు సమాచారం. షాహిద్‌కపూర్‌తో ఓ యాక్షన్ కామెడీ చిత్రాన్ని తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నారు దర్శకుడు అనీష్ బజ్మీ. ఇందులో నాయికగా రష్మికను తీసుకొనే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్లు బాలీవుడ్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. యువ కథానాయకుడు విక్కీ కౌశల్‌తో కూడా ఓ చిత్రంలో రష్మిక పేరు వినిపిస్తోంది.

## 'ఉస్తాద్ భగత్‌సింగ్'.. నా 11 ఏళ్ల ఆకలి : హరీశ్ శంకర్



'గబ్బర్‌సింగ్' తర్వాత హీరో పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. ఈ సినిమా గ్లింప్స్‌ని అభిమానుల సమక్షంలో విడుదల చేశారు.

హైదరాబాద్: ప్రముఖ కథానాయకుడు పవన్ కల్యాణ్ సినిమాల విషయంలో బ్లాక్ బస్టర్ అనే అభిమానుల పదేళ్ల ఆకలి.. 'గబ్బర్‌సింగ్' తో తీరిందని దర్శకుడు హరీశ్ శంకర్ పేర్కొన్నారు. ఆ సినిమా తర్వాత తన 11 ఏళ్ల ఆకలిని 'ఉస్తాద్ భగత్ సింగ్' తీరుస్తోందని తెలిపారు. పవన్ కల్యాణ్ హీరోగా ఆయన తెరకెక్కించిన చిత్రాలివి. 'గబ్బర్‌సింగ్' విడుదలై 11 ఏళ్లైన సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్' ఫస్ట్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఈ వేడుకకు పవన్ ఫ్యాన్స్ పెద్ద సంఖ్యలో హాజరై, సందడి చేశారు.

అభిమానుల్ని ఉద్దేశించి హరీశ్ శంకర్ మాట్లాడుతూ.. "గబ్బర్‌సింగ్' చిత్రం మన పదేళ్ల ఆకలి తీర్చింది. 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం 11 సంవత్సరాల నుంచి వేచి చూస్తున్నా. నా ఆనందాన్ని మీతో పంచుకోవాలనే ముందుగా గ్లింప్స్‌ని ఇక్కడ విడుదల చేశాం. ఈ చిత్రంపై ఎవరెన్ని విమర్శలు చేసినా నేను పట్టించుకోను. ఎందుకంటే నేను మీలో ఒకణ్ని. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థ ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమాని రూపొందిస్తోంది" అని తెలిపారు.

2012 మే 11న విడుదలైన 'గబ్బర్‌సింగ్' పవన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడంతోపాటు టాలీవుడ్‌లో రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. దాంతో, పవన్- హరీశ్ కాంబినేషన్‌కు విశేషమైన క్రేజ్ దక్కింది. ఆ భారీ అంచనాల నడుమే 'ఉస్తాద్ భగత్ సింగ్' తెరకెక్కుతోంది. ఈ సినిమాలోనూ పవన్.. పోలీసు అధికారిగా కనిపించనున్నారు. శ్రీలీల కథానాయిక. ఈ సినిమాకీ దేవిశ్రీ ప్రసాదే సంగీతం అందిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుని ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. థియేటర్‌లో విడుదల అనంతరం సోషల్ మీడియా వేదికగా గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'ఈసారి పెర్ఫామెన్స్ అదిరిపోద్ది' అనే డైలాగ్‌తో పవన్ సినిమాపై ఫ్యాన్స్‌లో మరింత ఆసక్తి పెంచారు.



## వైష్ణవ్ చిత్రానికి స్వరకర్తగా జి.వి.ప్రకాష్

వైష్ణవ్ తేజ్ హీరోగా శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోంది. ఎస్.నాగవంశీ, ఎస్.సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయిక. ఈ సినిమాకి సంగీత దర్శకుడిగా జి.వి.ప్రకాష్‌ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఇది వైష్ణవ్‌కు 4వ సినిమా. మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతోంది. త్వరలో తొలి గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.

# ఆంధ్ర విశ్వవిద్యాలయం ను సందర్శించిన తితిదే చైర్మన్ వైవి సుబ్బారెడ్డి





ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ను నేడు తిరుమల తిరుపతి దేవస్తానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి సందర్శించారు. ఆయనకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వై.వి.సుబ్బారెడ్డి ముందుగా ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద వున్న రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి దివంగత నేత అయిన వై.ఎస్.రాజశేఖర రెడ్డీ విగ్రహనికి పూలమాలవెసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యాలయం లో జరుగుతున్న అభివృద్ధి పనులను విసి ప్రసాదరెడ్డి స్వయంగా వైవి సుబ్బారెడ్డి కి వివరించి నూతనంగా నిర్మించిన భవనాలను స్వయంగా చూపించారు. ఈ సందరభంగా వైవి సుబ్బారెడ్డి మాట్లడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధి పట్ల సంతోషం వ్యక్తం చేసారు. అదేవిధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం తరుపున వైవి.సుబ్బారెడ్డి ని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి సత్కరించారు. అదేవిధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న విసి ప్రసాదరెడ్డి ని అభినందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆ-హాబ్, సిఎస్సి డిపార్ట్మెంట్ సమీపంలోని ఆల్గారిదం, ఫార్మసీ లాబరేటరీ కోసం అందుబాటులోకి తెచ్చిన ఎలిమెంట్, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్, గోపాల స్వామి ఎంపీ థియేటర్, పోలమాంబ ఆలయం సమీపంలోని ఇంజనీరింగ్ విద్యార్థుల రూసా హాస్టల్, శివాజీ పాలెం ఇంటర్నేషనల్ హాస్టల్ ఆరంజ్ లను ఆయన పరిశీలించారు. ఆయా భవనాల నిర్మాణ విశిష్టత, వినియోగానికి సంబంధించిన అంశాలను వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి వై వి సుబ్బారెడ్డి కి వివరించారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కే.సమతా,ఆచార్య టి.షారన్ రాజు, ఆచార్య పి.అర్జున్, డా.జి.రవికుమార్, బి.రమనారెడ్డి, మరియు పలువురు రాజకియ ప్రముకులు, పలువురు ఆచార్యులు,అధికారులు,ఊద్యోగులు, తదితరులు పాల్గొన్నరు .



## శ్రీ వెంకటెశ్వరా ప్రార్ధన మందిరం ఆధునీకరణకు 50 లక్షల రూపయిలు అందించనున్న తితిదే

ఆంధ్రవిశ్వవిద్యాలయం ను సందర్శించిన తితిదే చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి శ్రి వెంకటెశ్వరా ప్రార్ధన మందిరం ను సందర్శించారు. ఈ ప్రార్ధన మందిరం ను ఆధునీకరించడానికి తితిదే తరుపున యాభై లక్షల రుపాయలను అందించనున్నట్లు ప్రకటించారు.ఎంతొ మహొన్నత చరిత్ర కలిగిన ఈ శ్రి వెంకటెశ్వరా ప్రార్ధన మందిరం ను మరలా పూర్తిస్తాయిలొ అందుబాటులొనికి తెవడానికి తనవంతు సహయం చేస్తానని అన్నరు. ఈ కార్యక్రమంలొ ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డి మరియువిద్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నరు.

# స్థాయీ సంఘంలో అన్ని అంశాలు ఆమోదం

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి





విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** స్థాయీ సంఘం లోని 15 అంశాలు సభ్యుల ఆమోదం తెలిపారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశంలో నగర మేయర్ అధ్యక్షతన స్థాయీ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్థాయీ సంఘంలో మొత్తం 15 అంశాలు పొందుపరచగా అందు అన్ని అంశాలు సభ్యులు ఆమోదించారని తెలిపారు. ఒకటి నుండి పదమూడువ అంశం వరకు రెవిన్యూ విభాగానికి చెందిన మార్కెట్లు దుకాణాలు, ఫలసాయాలు, కళ్యాణ మండపాలు తదితర అంశాలను ఆమోదం ఇచ్చారని, 15 అంశం ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సింహాచలం, ఆర్టీసీ బస్టాండ్ అప్రోచ్ రోడ్డునకు బీటీ బ్యాచ్ వర్క్ పనులు చేయి నిమిత్తం, 15వ అంశం ప్రజా ఆరోగ్యపు విభాగానికి చెందిన కుక్కలకు ఆహారము, టీకాలు, మందులు కొనేందుకు పరిపాలనపరమైన అనుమతి కొరకు స్థాయీ సంఘం ఆమోదించడం జరిగిందని తెలిపారు.

ఈ సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతో పాటు ఎగ్జామినర్ అఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ) ఫణిరామ్, కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమీషనర్లు కనక మహాలక్ష్మి, శివ ప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్ సంతోషి, ఎ.ఎం.ఒ.హెచ్. కిశోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేఎల్ రాహుల్ కు సర్జరీ సక్సెస్



లక్నోలో గతవారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా కేఎల్ రాహుల్ గాయపడ్డ విషయం తెలిసిందే.. అతని కుడి తొడకు అయిన గాయానికి శస్త్ర చికిత్స జరిగింది. ఈ విష యాన్ని రాహుల్ స్వయంగా వెల్లడించాడు. వీలైనంత త్వరగా మైదానంలోకి రావాలని ఎదురుచూస్తున్నానని రాహుల్ పేర్కొన్నాడు. శస్త్ర చికిత్స సజావుగా జరిగినందుకు వైద్యులు, వైద్య సిబ్బందికి రాహుల్ కతజ్ఞతలు తెలిపారు. గాయం వల్ల అతను ఐపీఎల్‌తో పాటు జూన్‌లో ఆస్ట్రేలియాతో జరిగే డబ్ల్యూటీసీ ఫైనల్ నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో ఇషాన్ కిషన్‌ను భారత జట్టులోకి తీసుకున్నారు.

# ఏఎస్ఐ వాసుదేవరావు గుండెపోటుతో మృతి

- దిగ్భ్రాంతి చెందిన ఎయిర్ పోర్ట్ పోలీసులు
- విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఘనత
- అంజలి ఘటించిన ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, సీఐ బీఎండి ప్రసాద్





మర్రిపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ నగర పరిధిలోని ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏ ఎస్ ఐ వాసుదేవరావు గురువారం రాత్రి 11 గంటల సమయంలో షీలా నగర్ లోని తమ నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. వాసుదేవరావు 1983 సంవత్సరంలో పోలీస్ శాఖ లో చేరి, నాటినుండి వివిధ పోలీస్ స్టేషన్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం కూడా విధులకు హాజరైనారు.

వాసుదేవరావు మృతి చెందిన విషయం తెలుసుకున్న పోలీస్ స్టేషన్ సిబ్బంది దిగ్భ్రాంతి చెందారు.

విషయం తెలుసుకున్న ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, ఎయిర్ పోర్ట్ సిఐ బిఎండి ప్రసాద్, మరియు సిబ్బంది షీలా నగర్ ఆయన నివాసానికి వెళ్లి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని అధికారులు హామీ ఇచ్చారు.

# గీతం లో ఫ్లొరెన్స్ నైటింగేల్ జయంతి



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** అనారోగ్యానికి గురై అవస్థలు పడుతున్న ప్రజలను సేవా దృక్పథంతో అక్కున చేర్చుకుని మానవత్వానికి మరో పేరుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ నిలిచారని, నర్సింగ్ వృత్తిలోని వారికి ఆమె సేవలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన ఫ్లోరెన్స్ నైటింగేల్ 203వ జయంతి కార్యక్రమంలో గీతం నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.లక్ష్మమ్మ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని కోకిల సదన్ బాలికల వసతి గృహంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ విగ్రహం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ గీతం ఆసుపత్రి నర్సింగ్ వృత్తిలోని వారిని ఉద్దేశించి ప్రసంగించారు. మానవ సేవే మాధవ సేవ అన్న మాటలను నిజం చేసే విధంగా గీతం ఆసుపత్రి ఉత్తరాంధ్ర ప్రజలకు వైద్య సేవలు అందించటానికి ఏర్పాటైందని, ఇందులో పనిచేసే నర్సింగ్ వృత్తిలోని వారికి సేవా దృక్పథం పరమావధిగా కోవిడ్ సమయంలో విశేష సేవలు అందించారని ఆమె తెలిపారు. ప్రజలకు ఆసుపత్రి వైద్య సేవలను చేరువ చేయడానికి నర్సింగ్ వృత్తిని మించినది లేదని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం నర్సింగ్ కళాశాల విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

### ప్రణాళిక ప్రకారము విధ్యాబోధనతో

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు

### 10వ తరగతిలో 570 మార్కులు పైబడి సాధించిన 63 మంది విద్యార్థులు

### పిల్లల ఆలోచన, నిర్ణయాలకు విలువనివ్వాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ప్రణాళిక ప్రకారము పాఠశాలల్లో విద్యాభోదన చేస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చునని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక విఎమ్ఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో 570 పైగా మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయలకు మరియు తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ విందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చెసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 63 మంది విద్యార్థులు 570 పైగా మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో జిల్లాను 3వ స్థానంలో ఉంచినందుకు అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళికతో బోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. గత ఏడాది విశాఖ జిల్లా 5వ స్థానంలో నిలవగా, ఈ ఏడాది మూడో స్థానానికి చేరడం అభినందనీయమన్నారు. పదవ తరగతి తర్వాత ఉన్నత విద్యాభ్యాసం, లక్ష్య సాధనపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలంటే ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ప్రణాళికతో చదవాలన్నారు. మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అలాగే విద్యార్థులు



మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కూడా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు మంచి ఫలితాల సాధనలో తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకం అన్నారు. నిరుపేద విద్యార్థులు కూడా ఉన్నత చదువులు అభ్యసించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యావ్యవస్థలో తీసుకువచ్చే మార్పులు గొప్ప ఫలితాలు తీసుకువస్తున్నాయన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతోందన్నారు. పాస్ పర్సెంటేజ్ తక్కువగా ఉన్న పాఠశాలలను గుర్తించి పత్యేక శ్రద్ధ వహించి, ప్రణాళికలు సిద్ధం చెసి, వచ్చే విద్యాసంవత్సరం నాటికి 100 శాతం పాస్ పర్సెంటేజ్ నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. సరైన మౌలిక వసతులు, అనుకూలమైన వాతావరణం కల్పించడం వల్ల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని, అవసరమైన పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపర్చుటకు 50వేల రూపాయలు కేటాయిస్తామని తెలిపారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని డిఈఓ ను ఆదేశించారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్దులు అందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

100 రోజుల ప్రణాళికను అమలు చేశాం : డీఈవో చంద్రకళ జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయడం ద్వారానే ఆశించిన స్థాయిలో ఫలితాలు వచ్చాయన్నారు. కార్పొరెట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన అత్యధిక మార్కులు శుభపరిణామం అన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు...: ఇ. రేవతి, ఆనందపురం కేజీబీవీ పాఠశాల ఆనందపురం కెజిబివి పాఠశాలలో చదువుతున్న ఇ.రేవతి మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో తనకు 600 గాను 585 మార్కులు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రవేశ పెట్టిన నాడు-నేడు, అమ్మఒడి పథకాల ద్వారా స్కూళ్లలో కల్పించిన వసతులు, విద్యాభోదనతోనే మంచి మార్కులు వచ్చాయంటూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com